నవతెలంగాణ 1
హైదరాబాద్
గురువారం 13 ఏప్రిల్ 2023

స్ట్రీట్ నెంబర్ 5లో డిప్యూటీ మేయర్ పర్యటన



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌లోని స్ట్రీట్ నెంబర్ 5లో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్ట్రీట్ నెంబర్ 5 కాలనీవాసులు ఎదుర్కొంటున్న మంచినీటి కాలుష్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించి సమస్యపై సమీక్ష నిర్వహించారు. మంచినీటితోపాటు మురుగు నీళ్లు కూడా కలిసి వస్తుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ రఘు, ఏఈ వెంకటేష్, వాటర్ వర్క్స్ అధికారులు నికిత రెడ్డి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

పెన్షనర్లకు ప్రతినెలా 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం సుందరయ్య కళానిలయంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ మూర్తి మాట్లాడుతూ కొత్త పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. హెల్త్ కార్డులను అన్ని హాస్పిటల్స్‌లో అమలు చేయాలన్నారు. త్వరలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్టు తెలిపారు. చర్చించి భవిష్యత్తు కార్యచరణను సిద్ధం చేసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగయ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుజావతి, రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఉప కార్యదర్శులు నాగేశ్వరరావు, వీరన్న పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం

- సర్కార్ ఆదేశాలు బేఖాతర్
- ట్యాంపరింగ్ కేసులో ఆ ముగ్గురి డ్రామా
- జేసీ చెప్పిందే వేదం
- ఏసీ నామమాత్రమే
- కమిషనర్‌ను తప్పుదోవపట్టిస్తున్న ఏసీ, జేసీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పరిపాలనా విభాగం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. ఆ విభాగంలో జేసీ చెప్పిందే వేదం. సర్కార్ ఆదేశాలను పట్టించుకోరు. కమిషనర్ నిర్ణయాలను ఖాతర్ చేయరు. ప్రమోషన్ల విషయంలో కమిషనర్ ఆదేశాలను పట్టించుకోకపోవడమే ఇందుకు నిదర్శనం. ప్రమోషన్ల విషయంలో ఓ వ్యక్తికి అనుకూలంగా వ్యవహరించారని రాష్ట్ర ప్రభుత్వం మెమో జారీ చేసినా సదరు ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోపాటు మెమో టాంపరింగ్ విషయంలో రెండేండ్లుగా ఫైల్‌ను పెండింగ్‌లో పెట్టిన క్లర్క్ రఘుపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వంటి చర్యలను ఆ విభాగం జేసీ, ఏసీలు సమర్థించుకోవడంతో పాటు సర్కార్‌ను, జీహెచ్ఎంసీని తప్పుదోవపట్టిస్తున్న పరిపాలనా విభాగంపై కమిషనర్ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

సర్కార్ ఆదేశాలు బేఖాతర్

జనరల్ బ్రాంచిలో పని చేస్తున్న ఓ ఉద్యోగికి అర్హత లేకున్నా ప్రమోషన్ ఇచ్చిన విషయంలో విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం అప్పటి సీనియర్ అసిస్టెంట్‌పై ప్రభుత్వం 24 ఆగష్టు2021న మెమో జారీ చేసింది. దీనిపై పూర్తిస్థాయి నివేదిక పంపించాలని కోరింది. ఈ విషయంలో కమిషనర్ సైతం సీరియస్ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండానే సదరు వ్యక్తిని బదిలీ చేశారు. ఈ విషయంలో పరిపాలనా విభాగం ఏసీ, జేసీ కమిషనర్‌ను తప్పుదోవ పట్టించారనే విమర్శలూ లేకపోలేదు.



డిజిటల్ కీ

'నేను జాయింట్ కమిషనర్‌ను. జీహెచ్ఎంసీ అంతా నా చేతిలోనే నడుస్తోంది. పైగా నేను ఎల్ఎల్‌బీ చేశాను. అన్ని చట్టపరమైన అంశాలపై నాకు పట్టుంది. కమిషనర్, అడిషనల్ కమిషనర్ (పరిపాలన) సైతం నా దగ్గర సలహాలు తీసుకుంటా రు. పరిపాలనా విభాగంలో నాతోపాటు సీనియర్ సూపరింటెం డెంట్ కూడా ఎల్ఎల్‌బీ చేశాడు. మేమిద్దరమే ఈ విభాగాన్ని నడిపిస్తున్నాం' అంటూ ఉద్యోగులను ఎల్‌బీనగర్ ఏఎంసీ, ఇన్ చార్జి జేసీ భయపెడుతున్నారని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. అయితే ఏఎంసీగా ఉన్న వ్యక్తి జేసీగా చలామణి అవుతు న్నారు. పైగా ఏఎంసీ పేరుతో ఉండాల్సిన డిజిటల్ కీని సైతం జేసీ పేరుతో తీసుకున్నారు. దీనికి ఏసీ అండదండలున్నాయని యూనియన్ నేతలు విమర్శిస్తున్నారు. కానీ ఏఎంసీ నుంచి జేసీగా ప్రమోషన్ రావాలంటే సీడీఎంఏ నుంచి అనుమతి తప్పని సరిగా ఉండాలనీ, అది లేకుండా ఆయనే మూడేండ్లుగా ప్రకటించుకోవడం సరికాదని సీనియర్ ఉద్యోగులు అభిప్రాయపడు తున్నారు.

ఈ వార్తలు మనల్నేం చేస్తయ్

జీహెచ్ఎంసీ వివాదాలకు నిలయంగా మారింది. నకిలీ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల విచారణ జరుగుతుండగానే పదో తరగతి మార్కుల మెమోను టాంపరింగ్ చేసి అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చిన విషయం దుమారం రేపుతోంది. దీన్ని విజిలెన్స్ విచారణకు ఫైల్ పంపకుండా పరిపాలనా విభాగం ఏసీ, జేసీ తాత్సారం చేస్తున్నారు. అయితే ఈ అంశంపై నవతెలంగాణలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. 'ఎన్ని వార్తలు వచ్చినా మనకేం కాదు. నేనున్నా కదా జేసీగా చూసుకోవడానికి' అంటూ సదరు క్లర్క్‌తో అన్నట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉండగా టాంపరింగ్‌పై ఇంత చర్చ జరుగుతున్నా జీహెచ్ఎంసీ కమిషనర్ పట్టించుకోపోవడం విడ్డూరంగా ఉందనీ, ఇప్పటికైనా కమిషనర్ స్పందించి పరిపాలనా విభాగంలోని అవినీతి పరులైన ఆ ముగ్గురిపైనా చర్యలు తీసుకోవడంతోపాటు ఆ విభాగం నుంచి వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే మంత్రి కేటీఆర్‌ను కలుస్తామనీ, అవసరమైతే ప్రగతిభవన్, జీహెచ్ఎంసీ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని యూనియన్ నేతలు, ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు. టాంపరింగ్ కేసుపై జీహెచ్ఎంసీ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయనీ, అందుకు ఆ విభాగంలో జేసీ అనుచరులు ఉన్నారనీ, వాళ్లే ఫైల్‌ను తొక్కిపడుతున్నారని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జోక్యం చేసుకోని విచారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూడు రెట్ల హింస



నవతెలంగాణ-హైదరాబాద్

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూడు రెట్లు హింసలు పెరగడం దారుణమని సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్ అన్నారు. సీఐటీయూ చాంద్రాయణ గుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు విజయవంతం చేయాలని చాంద్రాయణ గుట్టలోని గౌస్ నగర్, ఈడబ్ల్యూఎస్ కాలనీ, ఆశమాబాద్, చాంద్రాయణ గుట్టలో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేస్తూ, సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల, గిరిజనుల, మహిళలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను లైంగిక దాడులను ఖండిస్తూ, కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడటమే ధ్యేయంగా సీఐటీయూ పని చేస్తుందన్నారు. ఉద్యోగులు కార్మికులంతా సామాజిక ఉద్యమాలకు సంఘీభావంగా కలిసికట్టుగా ఉండాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూడు రెట్లు హింసలు పెరిగాయన్నారు. మతం, కులం పేరుతో దేశభక్తి ముసుగులో ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నదన్నారు. రాష్ట్రంలో 76 కుల దురహంకార హత్యలు జరిగినా పట్టించుకునే నాథుడే లేరన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ నాయకులు గౌస్, స్వామి, జీవన్, మాజర్, బాబు రావు, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ప్రకారం విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో బీసీలకు వాటా ఇవ్వాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీలకు రాజ్యాంగం ప్రకారం విద్య ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వాటా ఇవ్వాలనీ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వాలు 75 ఏండ్లుగా బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లభించలేదన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం అనీ, ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాల్లో వాటా ఇవ్వాలని కోరారు. భారత వ్యవస్థలో 56 శాతం జనాభా గల బీసీలకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాల్లో 5 శాతం, ఉన్నత న్యాయ స్థానాల్లో 2 శాతం ప్రాతినిధ్యం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. 56 శాతం జనాభా గల బీసీలకు ఇంత తక్కువ ప్రాతినిధ్యం ఉంటే ఇదేం ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. బీసీల డిమాండ్లపై రాష్ట్రపతి స్పందించి బీసీలకు అన్ని రంగాల్లో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇంకా పూర్తిస్థాయిలో న్యాయం చేయడం కోసం చర్యలు తీసుకుంటామని రాష్ట్రపతి హామీనిచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, భూపేష్ సాగర్, రాము, నీల వెంకటేష్, జక్రిపోతుల పరుషారామ్, తదితరులు పాల్గొన్నారు.

'మతోన్మాద శక్తులు జీర్ణించుకోలేకే విద్యార్థి సంఘం ఎన్నికల్లో హత్యలు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉస్మానియా వేదికగా అనేక పోరాటాలు నిర్వహించే క్రమంలో విద్యార్థుల్లో జార్జిరెడ్డికి వచ్చే ఆదరణను మతోన్మాద శక్తులు జీర్ణించుకోలేక విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఆయనను హత్య చేసి భౌతికంగా దూరం చేశారని పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) నిజాం కళాశాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జార్జిరెడ్డి 51వ వర్ధంతి సందర్భంగా నిజాం కళాశాలను తోరణాలతో ఎరుపు మయం చేసి జార్జిరెడ్డికి విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉస్మానియా వేదికగా అనేక పోరాటాలు నిర్వహించే క్రమంలో విద్యార్థుల్లో జార్జ్‌కు వచ్చే ఆదరణను మతోన్మాద శక్తులు జీర్ణించకోలేక విద్యార్థి సంఘ ఎన్నికల్లో 1972 ఏప్రిల్ 14 హత్య చేశారని ఆరోపించారు. ఆయన భౌతికంగా దూరమై 51 ఏండ్లు గడిచిందని గుర్తు చేశారు. జార్జ్‌ను హత్య చేసిన అదే భావజాల శక్తులే నేడు అధికారంలో ఉన్నాయనీ, ఆ మతోన్మాద ప్రభుత్వాలే నేడు విద్యను కాషాయీకరణ చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్నారనీ, దీన్ని ఏక పక్షంగా అమలు చేయడానికి పూనుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళు, నిధులు, ఉద్యోగాల పేరుతో అధికారంలో ఉన్న ఈ తొమ్మిది ఏండ్ల కాలం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కోట్ల రూపాయల అవినీతి ధనం ప్రగతి భవన్ కు మళ్లిందనీ, కోటి ఆశలతో తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాలు వస్తాయనుకుంటే ఉద్యోగాలు ముందుగానే అమ్ముడై పోతున్నాయని విమర్శించారు. విద్యార్థులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్, కృష్ణ, పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సహాయ కార్యదర్శి రాకేష్, తిరుపతి, నాగరాజు, పవిత్ర, నవ్య, నవీన్, సాయి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆశిష్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ భవన్‌లో ఐటీ శాఖ మంత్రి తారక రామారావును మర్యాదపూర్వకంగా గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్, తదితరులు కలిశారు.

16న వీరశైవ లింగాయత్ / జంగమ వధూవరుల వివాహ పరిచయ వేదిక

నవతెలంగాణ-అడిక్‌మెట్

వీరశైవ లింగాయత్ జంగమ మహేశ్వర వధూవరుల వివాహ పరిచయ వేదికను ఈ నెల 16వ తేదీన మలక్‌పేట ముసారాంబాగ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్నట్టు విశ్వ లింగాయత్ ట్రస్టు అధ్యక్షుడు పసారం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో 15 రోజులుగా వివాహ పరిచయ వేదికలు నిర్విహిస్తున్నామనీ, తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో నుంచి వధూవరులు పాల్గొంటారని తెలిపారు. వివాహం కావాల్సిన లింగాయత్, జంగమ మహేశ్వర వధూవరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు 9246359842 నెంబర్‌ను, www.vishwalingayatmarriage.com వెబ్ సైట్‌ని సంప్రదించాలన్నారు.

కె.వి.ఆర్ లా అసోసియేషన్ ఆఫీసు ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురనగర్ మెట్రో స్టేషన్, పిల్లర్ నెంబర్ 1482 ఎదురుగా గల బిల్డింగ్ మూడో అంతస్తులో అడ్వకేట్ కె.ఆనంద్ రాజ్ ఆధ్వర్యంలో కె.వి.ఆర్ లా అసోసియేషన్ ఆఫీసును స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద రాజ్ మాట్లాడుతూ పేదవారు కోర్టుల చుట్టూ తిరగలేక, లాయర్ల ఫీజులు చెల్లించలేక అనేకమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, సరైన లాయర్లు దొరక్క కొంతమంది జైలు పాలు అవుతున్నారని తెలుసుకుని అలాంటి పేద నేరస్తులకు తమ ఆఫీస్ తరపున తక్కువ ఫీజుతో సేవ చేయాలనే ఉద్దేశంతో తన తండ్రి కె.వి.ఆర్ పేరుతో ఆఫీసును ప్రారంభించినట్టు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ, చెన్నై, బాంబేలో ఉండే వారికి హైదరాబాదు నుంచి తమ సేవలు అందించుటకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. సివిల్, క్రిమినల్ కేసుల వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామనీ, స్వయంగా తమ ఆఫీసుకు వచ్చి అన్ని వివరాలు తెలియజేయాలని కోరారు. సుమారు 30 మంది లాయర్లు పేదవారికి అండ గా ఉండి కేసులు వాదించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

స్థానిక సమస్యలపై దృష్టి సారించండి



నవతెలంగాణ-అంబర్‌పేట

స్థానిక సమస్యలపై అధికారులు దృష్టి సారించడం లేదని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు. బుధవారం నల్లకుంట డీఎస్ పరిధిలోని కార్పొరేటర్ డెవలప్మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. రెండేండ్లుగా అధికారులకు ఎన్ని వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక అధికారులు డెవలప్మెంట్ అభివృద్ధి పనులు పాటించేటప్పుడు ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. నల్లకుంట డివిజన్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే చేసిన అభివృద్ధి తప్ప మరో అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కార్పొరేటర్లకు కనీస బడ్జెట్ కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏండ్ల క్రితం వేసిన ఇనుప స్తంభాలు నేలకొరిగాయని అధికారులకు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు మధు యాదవ్, బాబు, లక్ష్మణ్, మహిళా మోర్చా కన్వీనర్ శిరీష, ఇర్ఫానా సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ-అంబర్‌పేట

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనీ, చుట్టుపక్కల పరిసరాలు, ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని చప్పల్ బజార్‌లో ఎమ్మెల్యే కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రమైన పరిసరాల అవసరంపై అవగాహన కల్పించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే అంటు వ్యాధులు ప్రబలవనీ, అనారోగ్యం దగ్గరకి రాదని చెప్పారు. ముఖ్యంగా పిల్లలు, పెద్దలకు రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఇంట్లోని చెత్తను పారిశుధ్య సిబ్బంది తీసుకువచ్చే బండిలోనే వేయాలని లేదా వీధిలో ఏర్పాటు చేసిన చెత్త కుండీలలోనే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ లాలా సాహెబ్, ఎఎంహెచ్ఓ జ్యోతి, డీసీ వేణుగోపాల్, మాజీ కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు భీష్మ దేవ్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జీ, సదానందు, మన్నె శ్రీనివాస్ యాదవ్, బబ్లూ పాల్గొన్నారు.

పెంచిన పీహెచ్డీ ఫీజులకు నిరసనగా తరగతుల బహిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

హేతుబద్ధత లేకుండా పెంచిన పీహెచ్డీ ఫీజులను నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు రీసెర్చ్ మెథడాలజీ క్లాసును బైకాట్ చేసి క్లాస్ నుంచి ర్యాలీగా బయలుదేరి పెంచిన ఫీజును తగ్గించాలనీ పీహెచ్‌డీ అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికీ హాస్టల్ మెస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్ట్స్ కాలేజ్ ముందు వరకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నాలుగేండ్ల నిరీక్షణ తర్వాత పీహెచ్‌డీ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నత విద్య చదువుకోవాలా.. వద్దా.. అనే విధంగా పీహెచ్‌డీ ఫీజులు నిర్ణయించారని చెప్పారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించి పీహెచ్డీ అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికీ హాస్టల్ మెస్ సౌకర్యం కల్పించే వరకు విద్యార్థులను, ప్రొఫెసర్లను వివిధ విద్యార్థి సంఘాలను కలుపుకుని వివిధ పద్ధతుల్లో ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ రీసర్చ్ స్కాలర్ నెల్లి సత్య, తెలుగు రీసర్చ్ స్కాలర్ బొడ్డుపల్లి అఖిల్, ఎకనామిక్స్ రీసర్చ్ స్కాలర్స్, చారులత, వెంకటేష్, సాహితీ, శ్రీ వాస్తవ, మనోజ్, రవి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రీసెర్చ్ స్కాలర్స్, కిరణ్, మహేష్, సోషలజీ రీసెర్చ్ స్కాలర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి వర్ధంతి సభలను నిర్వహిద్దాం



నవతెలంగాణ-అడిక్‌మెట్

మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను నిర్వహిద్దాం అని పీడీఎస్‌యూ జాతీయ నాయకులు ఎస్. నాగేశ్వరావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని మర్క్స్ భవన్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జాతీయ నాయకులు నాగేశ్వరావు మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్, యూనివర్సిటీ కింక్ బాక్సింగ్ చాంపియన్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆధిపత్య, మతోన్మాద ఆగడాలను చీల్చి చెండాడిన వీరుడు. ఉస్మానియా అరుణ కిరణంగా పరిచయమైన ప్రతి వ్యక్తితో స్వతంత్రమైన ఆలోచనా శక్తిని రేకెత్తించగల అధ్యయన శీలి అన్నారు. నిత్యం మతోన్మాద, ఆధిపత్య బ్రాహ్మణీయ దాడులను ఎదుర్కొంటూ పేదల, బడుగు జీవులవైపు దృఢంగా నిలిచిన సాహసికుడు అన్నారు. జీవించాలంటే మరణం నేర్చుకో.. అడుగడున పోరాటాలు నేర్చుకో అంటూ.. తన జీవితాన్ని పోరాటంగా మల్చుకుని వేలాది మంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జిరెడ్డి అన్నారు. దోపిడీ, పీడన, అసమానతలు లేని నూతన సమాజాన్ని కాంక్షించిన స్వాప్నికుడు, అసాహసికుడు, మేధావి మతోన్మాద గుండాల చేతిలో అతికిరాతకంగా అమరత్వం పొంది 51వ ఏండ్లు నిండుతున్నవని తెలిపారు. ఆ నాటి పరిస్థితులే నేడు దేశవ్యాప్తంగా ముందుకొచ్చినవనీ, అందులో భాగంగానే ప్రగతిశీల శక్తులను, ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్న హిందు ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం, మానవీయ, ప్రజాస్వామిక విలువలను, హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందేలా విద్యావిధానం ఉండాలన్నారు. విస్తతమవుతున్న హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా, పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అమరవీరుడు కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో మరింతగా పోరాడమే ఆయనకు నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్, సహాయ కార్యదర్శి ప్రవీణ్, రాష్ట్ర నాయకులు సుమంత్, రాకేష్, ప్రశాంత్, నాయకులు కోటి, నబీ, అనిల్ పాల్గొన్నారు.



కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-అంబర్‌పేట

గోల్నాక శ్రీ వెంకటేశ్వరనగర్‌లో పేద మధ్యతరగతి కుటుంబాల కోసం మోయిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవల గురించి ప్రశంసించారు. నేటి ప్రపంచంలో విద్య డిజిటల్ లిటరసీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి కాచిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వీరయ్యయ, సురేష్ కుమారులు హాజరయ్యారు. విద్యాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్వాహకులు పేదలకు చేస్తున్న సేవలను కొనియాడారు. లెర్నింగ్ సెంటర్ నిర్వాహకులు నరేష్ సంపత్ శశిరాజ్ విక్టర్‌లు మాట్లాడుతూ గతంలో చదువుకోలేక ప్రస్తుతం బాధపడుతున్న వారు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ఉచితంగా పొందాలన్న విద్యను అభ్యసించాలన్న తమ శిక్షణ కేంద్రానికి వచ్చి ఉచితంగా శిక్షణ పొందవచ్చు అనీ, ఏ వయసు వారైనా సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు.

'ప్రజాస్వామ్యంపై బీజేపీ, ఎంఐఎం దాడి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బద్ధ శత్రువులుగా నటిస్తూ బీజేపీ, ఎంఐఎంలు కలసి దేశ లౌకిక ప్రజాస్వామ్యంపై ప్రమాదకరమైన దాడులు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ ఆరోపించారు. మెజారిటీ, మైనారిటీ మతతత్వం మన దేశానికి పెను ముప్పు కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని సత్యానారాయణరెడ్డి భవన్ వద్ద 'బీజేపీ హటావ్-దేశ్ బచావ్' పాదయాత్ర ప్రచార హోర్డింగ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ.టి.నరసింహ మాట్లాడుతూ బీజేపీయేతర ఓట్లు ఒకే చోట చేరకుండా చూసుకోవడం ద్వారా బీజేపీని గెలిపించాలనే కచ్చితమైన లక్ష్యంతో ఎంఐఎం బీజేపీకి బీ టీమ్‌గా వ్యవహరిస్తుందనే బహిరంగ రహస్యం మరొకటి లేదన్నారు. బలం లేని చోట ఎంఐఎం తమ అభ్యర్థులను పోటీలోకి దింపి పరోక్షంగా బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తుందనీ, బీజేపీ, ఎంఐఎం అనైతిక బంధం వల్ల లౌకికవాద సంప్రదాయం, వైవిధ్యం పట్ల నిబద్ధత ఉన్న 'సెక్యులర్ పార్టీల' అభ్యర్థులు ఎన్నికల పరాజయాలను చవిచూస్తున్నారని చెప్పారు. ఇద్దరి మధ్య ఉన్న ఒప్పందం ఏంటో బీజేపీ దేశానికి చెప్పాలని డిమాండ్ చేశారు. లౌకిక ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన విధానాలు అవలంబిస్తున్న ఎంఐఎం ఉద్దేశం, రాజకీయాలను ముస్లిం మేధావులు ప్రశ్నించడం ప్రారంభించాలని కోరారు. మతం ఆధారంగా ప్రజలను విభజించే శక్తులైన బీజేపీ ఎదుగుదలతో పాటు ఎంఐఎం ఎదుగుదల రెండూ దేశానికి ప్రమాదకరమనీ, హిందూ-ముస్లిం విభజనను అడ్డుకోవాలని లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులకు ఆయన సూచించారు. ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, అధిక ధరలతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని ధ్వంసం చేయడమే మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ప్రజల మధ్య విభజన సృష్టిస్తుందని చెప్పారు. మోడీ నేతృత్వ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు అమ్ముకుంటున్న తీరు, మత విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు తెలిపేందుకు 'బీజేపీ హటావ్-దేశ్ బచావ్' నినాదంతో దేశవ్యాప్తంగా ఈ నెల 14 నుంచి మే 15 వరకు పాదయాత్రలు నిర్వహించాలని సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు హైదరాబాద్ జిల్లా సమితి హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 'బీజేపీ హటావ్-దేశ్ బచావ్' నినాదంతో పాదయాత్రలు నిర్వహిస్తుందనీ, ఈ పాదయాత్రలు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శి స్టాలిన్, కమతం యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, చెట్టుకింది శ్రీనివాస్, విద్యార్థి నాయకులు కల్యాణ్ సందీప్, వినోద్ పాల్గొన్నారు.

బాపునగర్ సమస్యలపై ఎమ్మెల్సీకి కమిటీ సభ్యుల వినతి



నవతెలంగాణ -దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని బాపునగర్ సమస్యలపైన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజుని దుడిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బాపునగర్ అధ్యక్షుడు జగదీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ క్రిష్ణ, కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి బాపునగర్‌లోని రోడ్ నెంబర్. 1,2,4,5లకు సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు సంబంధింత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గంజాయి రవాణాతో పట్టుబడ్డ యువకుల అరెస్ట్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

గంజాయి సేవించే వారిని లక్ష్యంగా చేసుకొని గంజాయి విక్రయించేందుకు సీలేరు ప్రాంతం నుంచి అక్రమంగా గంజాయి తీసుకొని వచ్చిన నలుగురు నిందితులను కూకట్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏసీపీ చంద్రశేఖర్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా కారులో గంజాయి తరలిస్తూ.. గోదావరిఖని ప్రాంతానికి చెందిన మేకల అభిలాష్(22) ,చల్లా దను(27) నిమ్మల మణికంఠ (21)తో పాటు మంథనికి చెందిన లింగం శ్రీపాదును (21) అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. నిందితుల నుంచి 5.3 కేజీల గంజాయితో పాటు కారు, మూడు మొబైల్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు మేకల అభిలాషపైన పీడీ యాక్టు నమోదు చేస్తామని, కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా కారు డిక్కీలో గంజాయి తీసుకొని వెళ్తుండగా అరెస్టు చేశామని ఏసీపీ తెలిపారు. నిందితులపైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలియజేశారు.

నేటి నుంచి 'పది' మూల్యాంకనం

- సెయింట్ పాయిస్, హెూలీ మేరి స్కూల్‌లో ఏర్పాట్లు
- జిల్లాకు చేరిన 3.66 లక్షల జవాబు పత్రాలు
- 'స్పాట్' విధుల్లో 1600 మంది ఉపాధ్యాయులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి హైదరాబాద్ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్ష పత్రాల మూల్యాంకనం నిర్వహించనున్నారు. నగరంలోని సెయింట్ పాయిస్ ఉన్నత పాఠశాలలో (మేజర్ క్యాంపు), ఏసీ గార్డ్‌లోని హెూలీ మేరి ఉన్నత పాఠశాలలో (మైనర్ క్యాంపు) ఈ నెల 21వ తేదీ వరకు స్పాట్ వ్యాలువేషన్ జరగనుంది. ఇందుకు ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మరీ ముఖ్యంగా పది ప్రశ్నాపత్రాల లీకేజీ నేపథ్యంలో స్పాట్ వాల్యూవేషన్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని 22 జిల్లాలకు చెందిన మేజర్, మైనర్ క్యాంపునకు సంబంధించి 3.66 లక్షల జవాబుపత్రాలు ఇప్పటికే హైదరాబాద్‌కు చేరాయి. స్పాట్ వాల్యూవేషన్ కోసం 1608 మందికి విధులు కేటాయించగా.. ఇందులో మేజర్ క్యాంపునకు చీఫ్ ఎగ్జామినర్లు 123, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 736, స్పెషల్ అసిస్టెంట్లు 246 మంది ఉంటారు. ఇక మైనర్ క్యాంపులో చీఫ్ ఎగ్జామినర్లు 68, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 299, స్పెషల్ అసిస్టెంట్లు 136 మంది ఉంటారు.

పకడ్బందీగా ఏర్పాట్లు..

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు మొదలైన తొలిరోజుతో పాటు ఆ తర్వాత రోజు ప్రశ్నాపత్రాలు లీకేజీ వార్తలు కలకలం సృష్టించిన నేపథ్యంలో జిల్లాలోని స్పాట్ వాల్యూవేషన్ కేంద్రాల వద్ద విద్యాశాఖ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. స్పాట్ వాల్యూవేషన్ కేంద్రాలైన సెయింట్ పాయిస్, హెూలీ మేరి స్కూల్ వద్ద గట్టి నిఘా పెట్టారు. టెన్త్ జవాబుపత్రాల వాల్యూవేషన్ సందర్భంగా సెంటర్ సమీపంలోకి ఎవరినీ అనుమతించకుండా చర్యలు తీసుకోనున్నారు. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాంప్ ఉంటుందనీ, ఒక్కో ఉపాధ్యాయుడికి రోజుకు 40 జవాబుపత్రాలు కేటాయిస్తామని అధికారులు తెలిపారు. అలాగే స్పాట్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదనీ, ఆదివారాల్లోనూ కొనసాగుతుందని అధికారులు చెప్పారు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. పొరబాట్లు జరిగితే సంబంధింత అధికారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని డీఈఓ రోహిణి తెలిపారు. ఎక్కడైనా అసౌకర్యానికి గురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడమే బీజేపీ లక్ష్యం



- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
- ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి నాయకుడు లేని పార్టీలు కాంగ్రెస్, బీజేపీ
- దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ చేరుకుంది : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలోని నియోజకవర్గలలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కనీసం నియోజకవర్గ స్థాయి నాయకుడు లేని పార్టీలు కాంగ్రెస్, బీజేపీవి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి విమర్శించారు. బుధవారం మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో కండ్లకోయ చౌరస్తాలోని నిమ్మల కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి మల్లారెడ్డి, జిల్లా ఇంచార్జి, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీ తగిన గుర్తింపుని స్తుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందని తెలిపారు. స్వరాష్ట్రం సాధించిన నాటి నుంచి అన్ని రంగాల్లో పురోగతి సాధించి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకుందని అన్నారు. కేవలం మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడమే బీజేపీ పనిగా పెట్టుకుందన్నారు. తెలంగాణలో అమలు చేసే పథకాలు దేశంలో ఎక్కడా లేవని, దమ్ముంటే బీజేపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేసి చూపించాలని కోరారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ఈడీ, ఐటీ దాడులు చేస్తూ బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులు పెట్టడమే లక్ష్యంగా కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న మేడ్చల్ నియోజకవర్గంలో మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందన్నారు. రాష్ట్రంలో యాసంగిలో రైతులు 50లక్షల ఎకరాలలో వరి ధాన్యం సాగు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ శరత్ చంద్ర రెడ్డి, మాజీ ఏమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డ, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ దయాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ జిల్లా చైర్మెన్ భాస్కర్ యాదవ్, ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజ విజయానందా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఎంపీటీసీలు, సర్పంచ్ లు,వార్డు సభ్యులు, కో-అప్షన్ సభ్యులు,గ్రామ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దారి చూపిన నిర్మాత అంబేద్కర్



- విగ్రహావిష్కరణలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత వల్లనే నేడు దళిత, గిరిజన, బహుజన వర్గాలతోపాటు సకల జనులకు ఆర్థిక, సామాజిక న్యాయం లభించిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధి లో బుధవారం తెలంగాణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నేడు దేశంలో మనందరం ఈ విధంగా జీవిస్తున్నామంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలాలేనని, నేడు మేము ఎంతో గౌరవప్రదమైన పదవులు పొందడం కూడా ఆయన రాసిన రాజ్యాంగం వల్లనేనని ఆయన అన్నారు. దేశంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, దానికి ముందు బాలానగర్‌లో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. విగ్రహ దాత సుదీప్ పటేల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అదిముల రాము, ప్రధాన కార్యదర్శి ఎస్ కె శ్రీనివాస్, అశోక్ కుమార్, ముఖ్య సలహాదారు నల్ల విల్సన్, కార్యదర్శి ఎస్.కే శ్రీనివాస్, కోశాధికారి మెడి అశోక్, ఎక్సాఫీసియో సభ్యుడు ఎడ్ల ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు మహంకాళి శివశంకర్, కార్యనిర్వహక అధ్యక్షుడు కలమురి శ్రీనివాస్ రావు, మీడియా సెక్రెటరీ చింత నర్సింగ్ రావు, మీడియా ప్రతినిధి రవి స్టీవెన్సన్, సలహాదారులు జెరుపోతుల రవీందర్ రావు, ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్, ఏన్.వి రత్నం, మల్లిగరి లక్ష్మీనారాయణ, మదాసు నర్సిం హలు, ఏన్.పి.లక్ష్మణ రావు, ఉపాధ్యక్షులు మహంకాళి సూర్యనారాయణ, రమేష్, దండు రవికుమార్, హెూలియ దాసరి సంక్షేమ సంగం అధ్యక్షులు అదిముల నగేష్, కార్యదర్శి శ్రీకాంత్, ఎక్స్‌ఫీసియో సభ్యుడు అదిముల వెంకటేష్, దళిత మహిళ నాయకురాలు ఎడ్ల కవిత, మల్లిగారి భారతి, దీప్తి, సుంకె సరోజ పాల్గొన్నారు.

సంరక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్పాన్సర్ షిప్ కొరకు అంగన్వాడి సెంటర్లలో కాకుండా అల్వాల్ బాలల సంరక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. తల్లిదండ్రులు లేని అనాధలు, తల్లిని లేదా తండ్రిని కోల్పోయిన వారు, అంగవైకల్యం ఉన్న తల్లిదండ్రుల పిల్లలు కేంద్రం నుండి లభించే 4 వేల పారితోషకం కోసం అంగన్వాడీలో దరఖాస్తు చేసుకోవాలని గత రెండు రోజులుగా సోషల్ మీడియాలలో ప్రచారం జరుగుతున్నది. ఇట్టి దరఖాస్తులను అల్వాలలో గల బాలల సంరక్షణ విభాగంలో దరఖాస్తు చేసుకోవాలని ఉమా మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తెలియక అంగన్వాడి కేంద్రాలకు వెళితే ఆ సిబ్బందికి ఇంకా వారిపై అధికారుల నుండి ఆదేశాలు లేకపోవడం వల్ల ప్రజలు అయోమయానికి గురవుతున్నారని అన్నారు.



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన పోచమ్మ (58) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. డివిజి ట్రస్ట్ ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, నాగరాజు, ప్రీతి తదితరులు ఉన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

సామాన్యులకు అందుబాటులో అధికారులు




నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీ నగర్ మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్‌లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్, వాటర్ వర్క్స్, శానిటేషన్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో అధికారులు నిరంతరం పనిచేస్తుంటారని స్థానిక నాయకులు జల్దా లక్ష్మినాథ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఉమా రాణి, వాటర్ వర్క్స్ మేనేజర్ పూజిత, ఎలక్ట్రికల్ ఏ.ఈ శంకర్ నాయక్, కిషోర్, స్థానిక నాయకులు ,కార్తీక్ గౌడ్, నీలగిరి, రాజి రెడ్డి,శ్రీనివాస్,రజాక్,వెంకట సాయి, నవీన్, యేసు రత్నం, పద్మ, ఈశ్వర్, రామ్ దాస్, కష్ణ, సందీప్, సాయి, ఆనంద్, శివ పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తాను పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 18 గ్రంథాలయాలలుండగా.. వాటిలో ఆరు సొంతభవనాల కలిగి ఉన్నా.. కొన్ని ఇతర మరమ్మత్తులు చేయాల్సిన అవసరముందని తెలిపారు. మిగతావి ఇతర కమ్యూనిటీ హాళ్లు, దాతల సహకారంతో కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గలలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక శాసనసభ్యుల సహకారంతో త్వరలోనే గ్రంథాలయాల నూతన భవనాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. మేడ్చల్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయ భవనాన్ని త్వరలోనే అత్యాధునిక హంగులతో మార్పులు చేయనున్నట్లుగా చెప్పారు. కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు గతంలో కంటే మెరుగ్గా రూ.2లక్షల 75వేల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులోకి తెచ్చామన్నారు. లైబ్రరీకి వచ్చే పాఠకుల అవసరాలను దష్టిలో పెట్టుకొని వేసవిలో వారికి సరిపడే తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదోడ్లు సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. కాంపిటీటివ్ పరీక్షలను దష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సెలవు దినాలలో సైతం జిల్లా గ్రంథాలయ కార్యాలయాన్ని తెరిస్తున్నట్లు వెల్లడించారు.

నర్సింహరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థి సంఘం ఏర్పాటు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు నిర్మాణ్ పేరిట విద్యార్థి సంఘాన్ని కళాశాల చైర్మెన్ జక్కుల నరసింహారెడ్డి చేతుల మీదుగా ఏర్పాటు చేశారు. ఈ సంఘానికి అధ్యక్షులుగా అరుణ్ తేజ, ఉపాధ్యక్షులుగా రిషిత, కార్యదర్శిగా ప్రవళిక, కోశాధికారిగా నాగరాజు, సభ్యులుగా సాయిరాజ్, సాయి కృష్ణ, గణేష్, వైష్ణవి, అనితలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులు ఐక్యంగా ఉండటం వల్ల నాయకత్వ లక్షణాలతో పాటు సమస్యలపై పోరాడే తత్వం పెంపొందుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.లోకనాథం మాట్లాడుతూ విద్యార్థులందరూ కళాశాల దశ నుంచి తమకు ఎదురయ్యే సమస్యల మీద ఐక్యంగా పోరాడటానికి, నాయకత్వ లక్షణం పెంచుకోవడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, తమ హక్కుల సాధనకు ఉపయోగపడుతుందన్నారు. ప్రొఫెసర్ రామదాసు మాట్లాడుతూ ఇలాంటి అసోసియేషన్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరగడంతో పాటు వారి వికాసానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె. నర్సింహరెడ్డి ,కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె. త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఏ. మోహన్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. లోకనాథం, ప్రొఫెసర్ టిఎల్. రామదాసు పలు విభాగాధిపతులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు పూర్తిగా విసుగు చెందారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రతినిధి కొలను హనుమంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్, పరిధి ఛత్రపతి శివాజీ విగ్రహం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి చెన్నరెడ్డి నగర్, పంచశీల కాలనీల్లో 'గడప గడపకు హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర(57వ రోజు)చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కరపత్రాలను అందజేస్తూ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరిస్తూ.. ప్రజలను చైతన్యవంతులను చేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 500కే గ్యాస్ సిలిండర్, రూ. 5లక్షలతో పేదవాడి సొంతింటి కల నిజం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి సువ్వారి శ్రీనివాస్, మేకల ఎల్లయ్య, ,ఐ.ఎన్.టి. యూ.సి కార్మిక నాయకులు అమర్ బాబు, మాజీ వార్డు సభ్యులు బి.శివ కుమార్,టి. శ్రీనివాస్, హమ్మి రెడ్డి, గురువా రెడ్డి, శ్యామ్, ఎం.డి అజీమ్ ఉద్దీన్, నిజాముద్దీన్, ప్రవీణ్,రాజ శేఖర్‌రెడ్డి, హరీష్, డోరా అరుణ్, రాంచందర్, గురువారెడ్డి, సతీష్, పుల్లారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, గణేష్, ఎండీ అంజాద్, ఎం.డి నయీమ్ పాషా, గురుమూర్తి, శివ, రాహుల్, చల్లా, ప్రశాంత్ రెడ్డి, ప్రశాంత్ ముదిరాజ్, మహిళా నాయకు రాళ్లు కౌసల్య, లలిత, యాదమ్మ గౌసియా, హసీనా, కుమారి పాల్గొన్నారు.

కల్వర్టు త్వరగా పూర్తి చేయండి : మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమారు రూ 80 లక్షల అంచనాతో వడ్డేపల్లి ఎంక్లేవ్ నుంచి మాధవరం నగర్ ప్రధాన రహదారిని(హై టెన్షన్ లైన్) కలుపుతూ పోయే కల్వర్టు పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ఈ పనులను ఈఈ గోవర్ధన్, ఏఈ ఆశ లతో కలిసి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ,వీలైనంత తొందరగా నాణ్యతా ప్రమాణాలతో కల్వర్టు పనులను పూర్తి చేసి, కల్వర్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం



- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రతి కాలనీలలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, కూకట్‌పల్లి డివిజన్ల పరిధిలో నిర్వహించబోయే 'కాలనీ కాంటాక్ట్' కార్యక్రమంపై బుధవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్యాలయంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, ఏఎంటహెచ్ మమత , సంబంధిత అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రతి కాలనీ, బస్తీ, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లలో గల పలు సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా జీహెచ్ఎంసీ, వివిధ ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా వెళ్లి సమస్యలు తెలుసుకోవాలనే ముఖ్యోద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేన , జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, ఆశ, శ్రావణి, ఎంటమాలజీ ఎఈ ఉషారాణి, ఎస్ఆర్పి సత్యనారాయణ, వినయ్ కాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రామ కష్ణ గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



'బలగం' ఫేమ్ కొమురయ్యకు సన్మానం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

"బలగం" సినిమా కొమురయ్య పాత్రధారి సుధాకర్ రెడ్డి (విశ్రాంత ఉపాధ్యాయులు) జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ , మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు చైతన్య కళానికేతన్ సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆహ్వానం మేరకు బుధవారం వారి నివాసానికి వచ్చారు. కుటుంబ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మెమెంటో శాలువాతో సన్మానించి అభినందించారు. చాలా రోజుల తర్వాత తెలంగాణ యాస భాషతో వచ్చిన సినిమా ఇంత ప్రేక్షక ధరణ రావడం మరువలేని అనుభూతిని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శివరాత్రి మంగ యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ లు శివరాత్రి నిఖిల్, శివరాత్రి శృతి విద్య, శివరాత్రి, సాయి తేజ, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

అనుమానస్పదంగా గుర్తుతెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-నాచారం

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాచారం ఇన్ స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న ఓ వ్యక్తి(45) హెచ్ఎంటి నగర్ రోడ్డు నెంబర్ 11 వద్ద గాయాలపాలై 11వ తేదీన అనుమానస్పదంగా పడిపోయినట్టుగా సమాచారం రావడంతో పోలీసులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా తల, కాళ్లు, చేతులకు గాయాలపాలై ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. దాంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో బుధవారం ఉదయం పరిస్థితి విషమించి మృతి చెందినట్టుగా గాంధీ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. దీంతో మృతుడు వివరాలు తెలియకపోవడంతో ఈ మేరకు గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. గుర్తుపట్టిన వారు ఎవరన్నా ఉంటే వెంటనే నాచారం పోలీసులను సంప్రదించాలని కోరారు.

రంజాన్ తోఫా పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మజీద్ ఈ అజీజియ మసీదులో (రైల్వే స్టేషన్ సమీపంలో) , మజీద్ ఈ మహమ్మదీయ పెద్ద చర్లపల్లి మసీదులలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఎండీ రియాజ్, ఎండీ ఆజాద్, సయ్యద్ సులేమాన్, అబ్దుల్ అహ్మద్, ఎండీ ఇమ్రాన్, ఎండీ నమి, ఎస్డీ రెహమాన్, ఎండీ ఇస్మాయిల్ పాషా, ఎండీ అన్వర్, అబ్దుల్ రెహమాన్, , బీఆర్ఎస్ నాయకులు ఇన్‌చార్జి నాగిళ్ల బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బొడిగె ప్రభు గౌడ్, ధనంజయ్ గౌడ్, కొమ్ము సురేష్ ,కొమ్ము రమేష్, భానుచందర్, ముత్యాలు, మురళి గౌడు ,గోపి, గణేష్ గౌడ్, రాజ్ కుమార్, నజీర్, అలీ, నహీం ,తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్గిపడితే బుగ్గి పాలే..!

- మల్లాపూర్ పారిశ్రామికవాడలోని జీపీ పెయింట్స్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం
- భయాందోళనలతో పరుగులు తీసిన కార్మికులు
- భయం గుప్పెట్లో బాబా నగర్ వాసులు
- భద్రత ప్రమాణాలే లోపమే ప్రమాదానికి కారణం!





నవతెలంగాణ-నాచారం

అగ్గిపడితే కంపెనీ బుగ్గిపాలైనట్లే.. మల్లాపూర్ పారిశ్రామిక వాడలోని జీపీ ఇండస్ట్రీస్ ఎనమిళ పెయింట్స్ కంపెనీలో బుధవారం సాయంత్రం పని చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు అలుముకున్నాయి. పనిచేస్తున్న కార్మికులు భయాందోళనలతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బయటపడ్డారు. ఈ ఘటనలో ప్రాణ నష్టం ఏమీ జరగలేదు. కానీ ఆస్తి నష్టం భారీగా సంభవించినట్లు సమాచారం. గతంలో జీపీ ఇండస్ట్రీస్ ఎనమిళ పెయింట్ కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు యూనిట్ మొత్తం బాయిలర్లు పూర్తిగా ఖాళీ బూడిద మిగిలింది. అయినా కంపెనీ యజమాని సంతోష్ కుమార్ భద్రత ప్రమాణాలు పాటించకపోవడమే మళ్లీ అగ్ని ప్రమాదానికి కారణమని సంఘటన జరిగిన తీరును బట్టి ఫైర్ అధికారులు, పోలీస్ అధికారులు అంచనా వేస్తున్నారు. అసలే మండుటెండలు ఆపై పెయింట్ కంపెనీ కావడంతో యాజమాన్యం భద్రతా ప్రమాణాలను సమకూర్చకపోవడం ఒక కారణమైతే కంపెనీలు పనిచేస్తున్న కార్మికుల నిర్లక్ష్యం తోడైతే నిలువునా అగ్నికి ఆహుతి అయ్యింది. కోట్ల రూపాయల ఆస్తి కాలి బూడిద అయినా నిర్లక్ష్యం వీడక నిరాశ్రయులవుతున్నారు. ఎండాకాలం వస్తే ఏ వైపు నుంచి మంటలు ఎగిసిపడతాయని అటు కార్మికులు ఇటు సమీప నివాస ప్రజలు భయాందోళనతో బతుకుతున్నారు.

ఎగిసిపడుతున్న అగ్ని కీలలు.....

దట్టమైన పొగలు, ఎగిసిపడుతున్న అగ్ని కిలాలతో సమీపంలో నివాసముంటున్న బాబా నగర్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తమైన రక్షణ అధికారులు ఇండ్లను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించారు. పెయింట్ లిక్విడ్ కావడంతో మంటలు అదుపు చేయడం కష్టతరంగా మారుతుందని ఫైర్ సిబ్బంది పేర్కొన్నారు. గతంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సుమారు మూడు రోజులపాటు శ్రమించిన మంటలు పూర్తిగా అదుపు చేయడం కష్టమైందని ఫైర్ అధికారులు వెల్లడించారు. మంట అధికమవుతున్న కొద్ది పొగతో పాటు అగ్ని కిలలు సుడులు తిరుగుతూ ఎగిసిపడ్డాయి. ఆరు ఫైర్ ఇంజన్లు, ఫోమ్ అధునాతన యంత్రం ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. అయినా ఎగిసిపడుతున్న అగ్ని కీలలు అదుపు అదుపు చేయడంలో ప్రాణాలను తెగించి శ్రమించారు. ఫైర్ సిబ్బంది. ఫైర్ ఇంజన్లకు వాటర్ అందించడం కోసం జలమండలి ఎండి దాన కిషోర్ తో మాట్లాడి అవసర మైనంత నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

ఇన్సూరెన్స్ కోసం చేసి ఉండొచ్చని అనుమానం..!

ఏడేండ్ల క్రితం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు కంపెనీలోని యంత్రాలు, ముడి సరుకు ఉత్పత్తి నిలువలు పూర్తిగా ఖాళీ బూడిద కావడంతో కోట్లలో నష్టం వాటిల్లిందని కంపెనీ యాజమాన్యం ఇన్సూరెన్స్ కంపెనీలను ఆశ్రయించి క్లైమ్ చేసుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లో పెయింట్ కంపెనీల ఉత్పత్తులు క్రమక్రమంగా దిగజారుతున్న క్రమంలో జీపీ ఇండస్ట్రీస్ యాజమాన్యం వేసవి కాలాన్ని అదునుగా భావించి ఇన్సూరెన్స్ కోసం ఇటువంటి ఘటనకు పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సంఘటన స్థలాన్ని సందర్శించిన సీపీ డీఎస్ చౌహన్.

సంఘటన సమాచారం అందుకున్న మల్కాజిగిరి డీసీపీ జానకి రమావత్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది భద్రతను కల్పిస్తూ ప్రజలను పరిసర ప్రాంతాలకు రానీయకుండా గట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సమీప పరిశ్రమలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు చుట్టుపక్కల కాలనీ ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా అప్రమతమై సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



రోడ్లపై చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- మోండా మార్కెట్ డివిజన్‌లో మంత్రి పర్యటన



నవతెలంగాణ-బేగంపేట్

రోడ్లపై చెత్త వేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మోండా మార్కెట్ డివిజన్‌లో గల బండి మెట్, మారుతి వీధి, సజన్ లాల్ వీధులలో వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పాదయాత్రగా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు రాగా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా రోడ్లు, సీవరేజ్ సమస్యలపైనే మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ సీవరేజ్, వాటర్ లైన్ ఏర్పాటు చేసిన అనంతరం రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకోనేందుకే తాను ఇక్కడకు వచ్చానని వివరించారు. అన్ని వీధులలో సీవరేజ్, వాటర్ లైన్, రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న పలువురు షాప్స్ నిర్వహకులు చెత్త, ఇతర వ్యర్థాలను రోడ్లపైనే వేస్తున్నారని, పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని మంత్రి దృష్టికి స్థానికులు తీసుకురాగా, రోడ్లపై చెత్త వేసే వారికి జరిమానా విధించడంతో పాటు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై వాహనాలను నిలిపి రాకపోకలకు ఇబ్బందులు కల్పిస్తున్నారని మంత్రికి పిర్యాదు చేయగా, స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాహనాలను తొలగించడంతో పాటు రోడ్లపై తిరిగి వాహ నాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసు లను ఆదేశించారు. పలు చోట్ల విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎలెక్ట్రికల్ అధికారులను ఆదేశించారు. సజన్ లాల్ స్ట్రీట్ లో పర్యటన సందర్భంగా సీవరేజ్ సమస్య తీవ్రంగా ఉందని, స్థానికంగా ఉన్న నాలా పూడిపోయి వర్షాకాలంలో నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని, నాలా పై అక్రమ నిర్మాణం చేపట్టారని తెలపగా వెంటనే నాలాను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నాలాపై చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట డీసీ ముకుంద రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, సికింద్రాబాద్ తహసీల్దార్ శైలజ, మహంకాళి ఏసీపీ రమేష్, మోండా మార్కెట్ సీఐ నాగేశ్వరరావు, హార్టికల్చర్ డీడీ గణేష్, ఎలెక్ట్రికల్ ఏడీ కష్ణ, స్ట్రీట్ లైట్ ఏఈ భరత్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, సత్యనారాయణ, జయరాజ్, అమర్, బాబులాల్, రాము తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితాను పొరపాట్లు లేకుండా రూపొందించాలి

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

పొరపాట్లు లేకుండా పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించి, ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి ధ్రువీకరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి మేడ్చల్ అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, కీసర ఆర్డీవో రవితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబితాలో ఒకే ఓటర్ ఫోటోలు, వివరాలు రెండుమార్లు ప్రచురించిన వాటిని పరిశీలించి తొలిగిస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు డాక్యుమెంట్లు అన్ని ఉన్నాయో లేదో పరిశీలించి, ఏమాత్రం లోపాలకు తావులేకండా అప్‌డేట్ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఓటర్ల తుది జాబితాను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు, పకడ్బందీగా ఉండేలా అధికారులు, సిబ్బందితో పనులు జరుగుతున్నాయన్నారు. ఏమాత్రం లోపాలకు తావులేకుండా చర్యలు చేపడుతున్నామని అదనపు కలెక్టర్ వివరించారు.

ప్రజల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే హన్మంతరావు
- గాంధీ పార్క్‌లో గాంధీ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం చౌరస్తాలోని గాంధీ పార్క్‌లో గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాముయాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు మల్కాజ్ గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, అధికార ప్రతినిధి, జీఎన్‌వీ సతిష్ కుమార్, మీడియా కన్వీనర్ గుండా నిరంజన్, రాముయాదవ్,ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, సత్యమూర్తి, పీవీ సత్యనారాయణ, సూరి, సత్తయ్య, సంతోష్ రాందాస్, మోహన్ రెడ్డి, ఉపేందర్, బాలకష్ణ గుప్త, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, అనిల్ బైరు, పిట్ల నాగరాజు, సయ్యద్ మబ్బు, బాలకృష్ణ గుప్త, మోహన్ రాజ్, గణేష్ ముదిరాజ్, గంగాధరి కృష్ణ, శ్రీనివాస్, రాంచందర్, కిట్టు, నర్సింగ్, రాజు, ప్రవీణ్, భాగ్యవతి, జయశ్రీ, వైశాలి, కవిత, తదితరులు పాల్గొన్నారు

139 ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వసంత పూరి కాలనీలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, కార్పొరేటర్ సునీత రామూయాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ డివిజన్ అధ్యక్షుడు, సత్యమూర్తి, జీఎన్‌వీ సతీష్ కుమార్, రామూ యాదవ్,పిట్ల శ్రీనివాస్, రామూయాదవ్, గుండా నిరంజన్, బాబు, సత్య నారాయణ,నరేష్ కుమార్, నవీన్ యాదవ్, సంపత్ రావు, సంతోష్ రాందాస్,మోహన్ రెడ్డి,బ్రమ్మయ్య,మహిళ అధ్యక్షురాలు పల్లె విజయ కుమారి,వైశాలి,కవిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ గంగపుత్ర సంఘం, ఫ్రెండ్స్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం బుధవారం డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గంగపుత్ర కాలనీలోని రోడ్లు, డ్రయినేజీ, వాటర్ వర్క్స్ ఎలక్ట్రిసిటీ సమస్యలపై ప్రజల నుంచి తెలుసుకొని అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చారు. డ్రయినేజీ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవీందర్ కుమార్, ఏఎంఓహెచ్ అధికారి మమత, వివో లింగస్వామి, డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ స్వామి వాటర్ వర్క్స్ యజీడీ ఏఈ తేజ ప్రకాష్, ఎలక్ట్రిసిటీ ఏఈ అఖిల్, ఎస్సై యుగంధర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మెన్ మన్నే ఉదయ్ యాదవ్, చందు, మల్లేష్ యాదవ్, ఉదయ్, పెంటయ్య, గంగపుత్ర కాలనీ ప్రెసిడెంట్ భిక్షపతి, మహిళా ప్రెసిడెంట్ లలిత జనరల్ సెక్రెటరీ హరినాథ్, 119 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సమీక్ష సమావేశానికి ముందుగా కార్పొరేటర్ అధికారులతో కలిసి బస్తీలలో పర్యటించారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలి

- కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వాటర్ బోర్డు లైన్ మెన్, సివరేజ్ వర్కర్స్‌కు వెంటనే వేతనాలు పెంచాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు. వాటర్ బోర్డులో దాదాపు 4500 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్నారని, వీరంతా అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. వీరికి జీవో 14 అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. వీరంతా కలిసి బుధవారం విచ్చేసి కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు కార్పొరేటర్ స్పందిస్తూ వీరందరికీ వేతనాలు పెంచాలని, 20వ తేదీ లోపు వారి సమస్యలను తీర్చని యెడల నిరవధిక సమ్మె చేపడతారని తెలిపారు. వారికి తమ మద్దతు ఉంటుందన్నారు. వీరంతా సమ్మెలో వెళ్లినట్టు అయితే ప్రజలు చాలా ఇబ్బంది పడే ఆస్కారం ఉందన్నారు. ఇది ఎండాకాలం అవ్వడంతో, నీళ్లు రాని యెడల, సివరేజ్ పనులు ఆగిపోవడం వల్ల, ప్రజలు ఎంతో ఇబ్బంది పడతారని చెప్పారు. అధికారులు సహృదయముతో స్పందించి, వేతనాలను పెంచాలని కోరారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో కుమారస్వామి, రమా, సురేష్, మురళి, సోమయ్య, హరీష్, ప్రవీణ్, నరసింహ, శివ, నాగార్జున తదితరులు ఉన్నారు.


మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దామాల ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా జోరుకు సారంగపాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాప్పర్ల వెంకటాద్రి, ఉపాధ్యక్షులుగా వేపుల ప్రసాద్, వయ్యా సోమయ్య, యాట సంజీవ, బస్తాల్ల సురేష్, సహాయ కార్యదర్శిగా ప్రభు, కొండపిండి, రమణ, కోశాకారిగా కామరాజు, ప్రచార కార్యదర్శిగా వినయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా కోళ్ల నాగరాజు, జి.వి. రమణ, గౌరవ సలహాదారులుగా ఆలూరి రాజశేఖర్, మాకారపు రాజ్ కుమార్, మెట్టు వెంకన్న కొనసాగుతారని, తదనంతరం అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించారని అధ్యక్షుడు దామల ప్రభాకర్ రావు పేర్కొన్నారు.

మధురానగర్‌లో బస్తీ దవఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మధురానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పేద మధ్య తరగతి ప్రజల కోసం నాణ్యమైన వైద్య సేవలను అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బస్తీ దవాఖానాను మంజూరు చేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు హరీష్ రావు నేతత్వంలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ దవాఖానాలో అర్హత కలిగిన ఎంబీబీఎస్ డాక్టర్ అందు బాటులో ఉంటారని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా డాక్టర్ ఎల్ కపూర్, వైద్యాధికారిణీ పీహెచ్‌సీ మల్కా జిగిరి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజు, బస్తీ దవాఖాన వైద్యాధికారి డా.వెంకటేష్, ఎన్ఎస్ఎన్ రెడ్డి, ఎచ్ఈఓ సిబ్బంది , ఆశ వర్కర్స్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
IA NO. 985 OF 2021
IN
O.S. NO. 231 OF 2021

BETWEEN:
Karavalam Prem Chary .....Petitioner/ Plaintiff
AND
Akunuru Ashok and others .....Respondents/ Defendants

To
3. Ellugula Sharanya, W/o Naveen Kumar, Age 31 years, Occ: House Hold, R/o.H.No.44-346/1-3, Thirumala Nagar, Moula-Ali, Secunderabad, Hyderabad - 50004.
4. Akunuru Sahithi, D/o. Akunuru Ashok, Age 25 years, Occ: Student, R/o. Plot No.347, Akshaya Towers, Jawahar Nagar, Moula-Ali, Secunderabd, Hyderabad - 500 040.

NOTICE

That the above case is filed by the petitioner/ plaintiff against the respondents/ defendants for Cancellation of Registered Gift Settlement Deeds Doc No.2642/2020, 2643/2020 and 2644/2020, all dated 08-07-2020 and also the Registered Rectification Deed Doc No.3132/2020, dated 13-08-2020 of SRO - Kodakandla and also for Perpetual Injunction in respect of Suit Schedule Property situated at Gangapuram Revenue Village, Gundala Mandal, Yadadri-Bhongir District and also filed the interlocutory application for not to alienate the suit schedule property said matter is posted on 18-04-2023 for your appearance. If you fail to appear on 18-04-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO. 1329 OF 2022

BETWEEN:
SMT K.ANTHAMMA And others .....PLAINTIFFS
AND
M.ANJELUIAH And others ...DEFENDANTS

D-3. MANGATI SURESH, S/o Late Veeerabhadraiah, Aged about 53 years, Occ: Service, R/o Choutupally Village, Gudivada Mandal, Krishna District.
D-4. MANGATI SATYANARAYANA, S/o Late Veeerabhadraiah, Aged about 56 years, Occ: Business, R/o Flat No.301, Raja Rajeshwari Residency, 68/3RT, S.R.Nagar, Hyderabad.

The Plaintiffs had filed the above suit for Partition and Separate Possession in respect of Suit Schedule Properties against the Defendants herein which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit andthematter is posted to **28.04.2023 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'bleCourt either personally or through your authorized counsel or otherwise the matter will beadjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
P.ACHUTHAM REDDY,
G.RAJENDER REDDY,
Advocates
H.No.1-8-732/16, 1st Floor, Bhagyanagar Jr.College Building, Vegetable Market, Nallakunta, Hyderabad.
Phone:9848896888

PUBLIC NOTICE

The general public hereby informed that **D. RAKSHITHA W/o. D. AJAY KUMAR** aged about 35 years, Occ. Housewife, Resident of H.No. 1-145/1, Balaji Nagar, Ghatkesar, Medchal Malkajgiri District., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **D. RAKSHITHA W/o. D. AJAY KUMAR** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House No. 10-8, in Block No.8, (PTIN No.1229102986) admeasuring 220 Sq.Yds., situated at Ghatkesar Village, Under Ghatkesar Municipality (formerly Under Ghatkesar G.P.) Ghatkesar Mandal, Medchal Malkajgiri District (formerly Under Ranga Reddy District)., and bounded by:
NORTH: Neighbour's House
SOUTH: House of B.Sanjeeva Reddy
EAST: House of Uma
WEST: Gram Panchayath Road

By
R. VENKATESHWAR RAO B.A., LLB
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.,
5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad - 72.
Coll.:9391093566, 8519985749

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
IA NO. 986 OF 2021
IN
O.S.NO. 231 OF 2021

BETWEEN:
Karavalam Prem Chary ...Petitioner/Plaintiff
AND
Akunuru Ashok and others ....Respondents/Defendants

To
3. Ellugula Sharanya, W/o Naveen Kumar, Age 31 years, Occ: House Hold, R/o. H.No.44-346/1-3, Thirumala Nagar, Moula-Ali, Secunderabad, Hyderabad - 50004.
4. Akunuru Sahithi, D/o. Akunuru Ashok, Age 25 years, Occ: Student, R/o. Plot No.347, Akshaya Towers, Jawahar Nagar, Moula-Ali, Secunderabd, Hyderabad-500040.

NOTICE

That the above case is filed by the petitioner/plaintiff against the respondents/defendants for Cancellation of Registered Gift Settlement Deeds Doc No.2642/2020, 2643/2020 and 2644/2020, all dated 08-07-2020 and also the Registered Rectification Deed Doc No.3132/2020, dated 13-08-2020 of SRO - Kodakandla and also for Perpetual Injunction in respect of Suit Schedule Property situated at Gangapuram Revenue Village, Gundala Mandal, Yadadri-Bhongir District and also filed the interlocutory application for not to interfere into the possession of the plaintiff over the suit schedule property and said matter is posted on 18-04-2023 for your appearance. If you fail to appear on 18-04-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVCATE: BHONGIR.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.NO. 231 OF 2021

BETWEEN:
Karavalam Prem Chary ...Plaintiff
AND
Akunuru Ashok and others ...Defendants

To
3. Ellugula Sharanya, W/o Naveen Kumar, Age 31 years, Occ: House Hold, R/o.H.No.44-346/1-3, Thirumala Nagar, Moula-Ali, Secunderabad, Hyderabad-50004.
4. Akunuru Sahithi, D/o. Akunuru Ashok, Age 25 years, Occ: Student, R/o. Plot No.347, Akshaya Towers, Jawahar Nagar, Moula-Ali, Secunderabd, Hyderabad-500040.

NOTICE

That the above case is filed by the plaintiff against the defendants for Cancellation of Registered Gift Settlement Deeds Doc No.2642/2020, 2643/2020 and 2644/2020, all dated 08-07-2020 and also the Registered Rectification Deed Doc No. 3132/2020, dated 13-08-2020 of SRO - Kodakandla and also for Perpetual Injunction in respect of Suit Schedule Property situated at Gangapuram Revenue Village, Gundala Mandal, Yadadri-Bhongir District and said matter is posted on 18-04-2023 for your appearance. If you fail to appear on 18-04-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.SREEKANTH
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: IBRAHIMPATAN: R.R.DISTRICT: AT IBRAHIMPATAN :
I.A.NO. 213 OF 2022
IN
O.S.NO. 264 OF 2022

BETWEEN:-
B.Himavanth Reddy ......Petitioner/Plaintiff
AND
B.Narayana Reddy & others .....Respondents/Defendants

To
1) Muppala Pradeep S/o Ramachandra Raju, aged 32 years, Occ: Business, R/o Gurram Konda, Ojili, Nellore, Andhra Pradesh - 524402.
2) Konduru Sudhir Raju S/o Venkata Krishnam Raju, aged 36 years, Occ: Business, R/o H.No.17-1-473/65, Krishna Nagar Colony, Saidabad, Hyderabad-500059.
3) Bandaru Narender Reddy S/o Parvatha Reddy, aged 43 years, Occ: Busines, R/o H.No.8-5-32/55, Srinidhi Colony, Karmanghat, Saroornagar, R.R.District.
.....Respondents No.7, 8 & 11/proposed Defendants No.7, 8 & 11

Whereas the above named Petitioner/ Plaintiff has filed the above said petition vide I.A.No.213/2022 in O.S.No.264 of 2022 U/01, Rule 10(2) of C.P.C., with a relief to implead you and others in the said suit. You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the petition on **20-4-2023, at 10-30 A.M.** Take notice in default of your appearance and to file counter in the above petition, the case will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
Mr. P.Paramesh,
Advocate
C/o Bar Association, R.R.District Courts complex, Cell: 9059094391

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I. A. No 885 OF 2023
IN
O.S.NO. 802 OF 2022

BETWEEN:
Niyekotaloila Ganesh .....Plaintiff/Petitioner
AND
Niyekotaloila Srisailam .....Defendant/Respondent

PUBLIC NOTICE

The above named plaintiff/Petitioner filed the above suit for partition and Separate possession against the Defendant/Respondent, the Defendant/ Respondent avoiding the Notices as such The Hon'ble Court pleased to order for any objections for substitute of service, The said suit stands posted to **25.04.2023 at 10.30 A.M,** for any objections/Claims, the matter will be proceed in accordance with law.

// By Order of the Court//
M/S. DHARMENDER PRASAD
M/s. MAHESH KOMPELLI
Advocate
Office at :- FLAT NO: 202 B. BLOCK CENTRAL COURT APARTMENTS, RAJ BHAVAN ROAD, SOMAJIGUDA, HYDERABAD - 500082. Phone No. 9666624948 Mail id: dharmenderprasadkotak@gmail.com, maheshkompallyadv@gmail.com

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri Guguloth Prasad S/o G.Srinivas** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to **Sri Guguloth Prasad S/o G.Srinivas** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

ITEM NO-1

ALL THAT PART AND PARCEL OF OPEN PLOT BEARING NO, 18 ADMEASURING 212.24 SQ.YDS. EQUIVALENT To 177.45 SQ.MTRS, IN SY No. 284/A/1/1, 281/1/1/5/1, 284/A/1/2, 281/1/6/1/1/1, 284/A/2/1, 281/1/2, 281/1/1/3, 281/1/1/4, AND 281/1/1/6 SITUATED AT RAJBOLLARAM THANDA & GRAMAPANCHAYAT, MEDCHAL (MANDAL), MEDCHAL-MALAKJGIRI DISTRICT AND BOUNDED AS FOLLOWS:-
NORTH: LAND IN SY NO. 280/PART **SOUTH**: PLOT N0-19 **EAST** :- Plot No-22 **WEST**: 30 Feet WIDE ROAD

ITEM NO-2

ALL THAT PART AND PARCEL OF OPEN PLOT BEARING No, 21 ADMEASURING 155.71 SQ.YDS EQUIVALENT TO 130.19 SQ,MTRS IN SY No. 284/A/1/1, 281/1/1/5/1, 284/A/1/2, 281/1/6/1/1/1, 284/A/2/1, 281/1/2, 281/1/1/3, 281/1/1/4, AND 281/1/1/6 SITUATED AT RAJBOLLARAM THANDA & GRAMAPANCHAYAT, MEDCHAL (MANDAL), MEDCHAL-MALAKJGIRI DISTRICT, AND BOUNDED AS FOLLOWS:-
NORTH: PLOT N0-19 **SOUTH**:ROAD RAJABOLLARAM TO YADARAM **EAST**: PLOT No-22 **WEST**:PLOT N0-20

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad - 29.
Mob:-9849091266

విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తరుణే మహేంద్రాచారి



నవతెలంగాణ- ఘట్కేసర్

విశ్వకర్మ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఘట్కేసర్ మండల్ కొర్రెముల గ్రామానికి చెందిన తరిణే మహేంద్రాచారి మంత్రి చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఇటీవల అఖిల భారత విశ్వకర్మ సంఘం మహాసభలో ఆయన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేంద్రాచారిని మంత్రి శాలువాతో సన్మానించి అభినందించారు. మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ ఘట్కేసర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బైనగారి నాగరాజు, ఎస్సీసెల్ మండల ప్రెసిడెంట్ గ్యార రవి, బీఆర్ఎస్ కొర్రెముల గ్రామ అధ్యక్షులు కుర్రి ఆనంద్, యూత్ మాజీ అధ్యక్షులు కోళ్ల యాదగిరి, నాయకులు కొప్పుల శంకర్ ఉన్నారు.

'పెన్షన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి'



నవతెలంగాణ - మీర్ పేట్

వృద్ధులు, వికలాంగుల తదితరుల కోసం పింఛన్ పంపిణీ కేంద్రాన్ని లెనిన్ నగర్‌లో ఏర్పాటు చేయాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్లు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లెనిన్ నగర్ ప్రాంతంలో ఆసరా పథకం ద్వారా సుమారు 800 మంది పింఛన్ పొందుతున్నారని చెప్పారు. వీళ్ల ప్రతినెలా మీర్‌పేట్ వెళ్లి పింఛన్ తీసుకోవాలంటే బస్సు, ఆటో సౌకర్యం లేక నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందన్నారు. అందువల్ల లెనిన్ నగర్‌లో పింఛన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముత్తంగి కరుణానిధి, ఇంద్రావత్ రవి నాయక్, బీజేపీ నాయకులు చెవ్వ శ్రవణ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు సైబర్ సేఫ్టీ పాటించాలి

- హోం మంత్రి మహమూద్ అలీ
- హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ సమ్మిట్-2023 అవగాహన సదస్సు
- మా షూటింగ్ సెట్‌లో ఓ వ్యక్తికి కూడా సైబర్ కాల్ వచ్చింది : సినీ దర్శకుడు రాజమౌళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్‌గా నిలిచారని హోం మంత్రి మహమూద్ అలీ తెలిపారు. తెలంగాణలో పోలీసుల పనితీరు బాగుందన్నారు. గురువారం హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్(హెచ్‌సీఎస్‌సీ), హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 'హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ సమిట్-2023 పేరుతో అవగాహన సదస్సును నిర్వహించారు. బంజారా హిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హోం మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రోజురోజుకు హ్యాకింగ్, ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫిషింగ్ మెయిల్స్, లింక్స్‌తో నేరాలు పెరిగిపోతున్నాయని గుర్తు చేశారు. స్కూల్స్, ఐటీ కంపనీలు, ప్రభుత్వ ప్రయివేటు సంస్థలు సైబర్ సేఫ్టీ పాటించాలన్నారు. సైబర్‌నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండా లన్నారు. ఐటీ, ఇతర కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. డీజీపీ అంజనీకుమార్, సీపీ సీవీ ఆనంద్ లా అండ్ ఆర్డర్‌ను బాగా కంట్రోల్ చేస్తున్నారని ప్రశంసించారు.

విశిష్ట అతిగా పాల్గొన్న ప్రముఖ సినీ డైరెక్టర్ రాజమౌళి మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన అవసం మన్నారు. 80 శాతం నేరాలు ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల జరుగుతున్నాయని గుర్తు చేశారు. బడా రాజకీయ నాయకుల నుంచి స్టార్ సెలబ్రిటీలు, సాధారణ కూలీల వరకు ప్రతీ ఒక్కరూ సైబర్ క్రైమ్ బాధితులే అని తెలిపారు. తమ షూటింగ్ సెట్ వర్క్‌లో ఉన్న ఓ వ్యక్తికి సైతం సైబర్ కాల్ వచ్చిందని, బ్యాంక్ మేనేజర్ అని మాట్లాడుతున్నామని చెప్పడంతో ఓటీపీ చెప్పాడన్నారు. దాంతో అతని 10 నెలల వేతనం అతని బ్యాంక్ ఖాతా నుంచి సైబర్ నేరస్తులు కొట్టేశారన్నారు. డబ్బుపై దురాశతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని తెలిపారు. కష్టపడి సంపాదించే డబ్బుతో వచ్చే ఆనందం వేరన్నారు. ఈజీగా వచ్చే డబ్బు మోసానికి దారితీస్తుందన్నారు. చిన్నప్పటి నుంచే మన పిల్లలకు కష్టం అంటే ఎంటో నేర్పించాలన్నారు. సైబర్ నేరాలపై తెలుగులో ప్రజలకు అవగాహన కలిగేలా విస్తత ప్రచారం చేయాలన్నారు. వంద పెడితే.. వెయ్యి, వెయ్యి పెడితే లక్ష, లక్ష పెడితే పది లక్షలు వస్తాయని అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవడం మన అవి వేకం అవుతుందన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల న్నారు. బ్యాంక్ అధికారులు ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీల విషయం అడగరని చెప్పారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. లేదా 1930 ఆన్‌లైన్ నెంబర్‌లో డయాల్ చేయాలని కోరారు. రోజురోజుకు అనేక రకాలుగా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని హైదరాబాద్ సీపీ, సమ్మిట్ చైర్మెన్ సీవీ ఆనంద్ తెలిపారు. లోన్‌ఫ్రాడ్, ఇన్‌స్టాగ్రామ్, మార్ఫింగ్, ఇన్‌వెస్ట్‌మెంట్, కేవైసీ తదితర పేర్లతో సైబర్ నేరస్తులు రెచ్చిపోతున్నారన్నారు. సైబర్ నేరాలకు కట్టడి చేయడం, దర్యాప్తు వేగవంతగా పూర్తి చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమ్మిట్ నిర్వహించామన్నారు. రియల్ఎస్టేట్, ఐటీ, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రయివేట్‌తోపాటు ఇతర సంస్థలలో సైబర్ నేరాలపై అవగాహన తీసుకుని రావడం తోపాటు కట్టడి చేసేవిధంగా తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రా యాలను తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా నిపుణులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీలు, జాయింట్ సీపీలు, డీసీపీలు, ఏసీపీలు, సీఐలు ఐటీ నిపుణులు, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

- సర్దార్ పటేల్ నగర్ ప్రధాన రహదారి పక్కసందులో సంచిలో శవం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం జోన్ పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో హార్డ్‌వేర్ పార్క్ సర్దార్ నగర్ గేట్ సమీపంలో సుమారు 30 నుండి 35 సంవత్సరాల మహిళ మృతదేహం ఒక సంచిలో మూటకట్టి పడేసి వెళ్లిన సంఘటన పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర సంచలనం రేపుతోంది. మహేశ్వరం జోన్ డిసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సర్దార్ పటేల్ నగర్ ప్రధాన రహదారి పక్కన సంచి నుండి భరించలేని దుర్వాసన రావటం గమనించిన స్థానికులు 100కు డయల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఏసీపీ అంజయ్య ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్, సిబ్బందితోపాటు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ పడేసిన యూరియా సంచి విప్పి చూడగా అందులో 30 నుంచి 35 మధ్య వయస్సు ఉన్న గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. ఎరుపు రంగు చీర,మెడకు బిగించిన టవల్,చెప్పులు సంచిలో ఉన్నాయని పోలీసులు తెలిపారు. నాలుక బయటకు రావటంతో టవల్ తో బిగించి హత్య చేసినట్టు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మహిళ మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యం కావడంతో హత్య చేసి 3 రోజులు అయ్యి ఉండ వచ్చునని పోలీసులు భావిస్తున్నారు. ఎక్కడో హత్య చేసి బుధవారం తెల్లవార జామున వాహనంపై మూటలో శవాన్ని తీసుకువచ్చి ఇక్కడ పడవేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. హత్యకు ముందు ఆమైపై లైంగికదాడికి పడ్డారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా 3,4రోజుల క్రితం రంగారెడ్డి జిల్లాలో ఏదైనా మిస్సింగ్ కేసు నమోదు అయ్యిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ లభిస్తే హత్య మిస్టరీ వెలుగులోకి వస్తుందని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసును పహడి షరీఫ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మెడలో పసుపు కలర్ తాడు,చేతి కి రెడ్ కలర్ గాజులు,చేతులకు ఉంగరాలు,పసుపు కలర్ జాకెట్, చాకలెట్ కలర్ లంగా,రెడ్ కలర్ చీర,బ్లాక్ రెడ్ కలర్ చెప్పులు ధరించి ఉంది.

అప్పుడు కట్టుకొమ్మన్నారు ... ఇప్పుడు నేలమట్టం



నవతెలంగాణ-బోడుప్పల్

పేదల సంక్షేమమే ధ్యేయంగా సర్కారు పనిచేస్తుందని పాలకులు పదే పదే పేర్కొంటున్నా అవేమి తమకు పట్టవన్నట్టుగా మేడిపల్లి రెవెన్యూ అధికారులు తమ ప్రతాపాన్ని పేదలపై చూపిస్తున్నారని ఆరోపణలు వస్తు న్నాయి. వివరాల్లోకి వెళ్తే మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే 199లోని ప్రభుత్వ స్థలంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం రేకులతో నిర్మించుకున్న ఇంటిని మరమ్మతుల కోసం పునర్: నిర్మించుకోగా దానిని బుధవారం మేడిపల్లి మండల రెవెన్యూ సిబ్బంది. పోలీసులు, జలమండలి అధికారులు దగ్గరుండి కూల్చివేశారు. బాధితురాలు మహా బుబి, హూస్సేనీలు కూల్చివేతను అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు ఈడ్చి పడేశారని మీడియాకు వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మహాబుబీ మాట్లాడుతూ.. ఎనిమిది సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణం చేసుకొని నివాసముంటున్నామని చెప్పారు. విద్యుత్ మీటర్ పొంది నల్లా కనెక్షన్ తీసుకోని నెల నెలా బిల్లులు చెల్లిస్తున్నం... వర్షాకాలంలో ఇల్లు కురుస్తుండడంతో నెల రోజులుగా మరమ్మతులు చేసుకుంటున్నామన్నారు. ఈ విషయం పీర్జాదిగూడ రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకెళ్లగా కట్టుకోవాలని చెప్పారని, ఇప్పుడు నిర్మాణం పూర్తి చేసిన తర్వాత.. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండ కూల్చివేయడం ఏమిటని, అందులోను ఒక దివ్యాంగురాలినైన తనపై అధికారులు వ్యవహరించిన తీరు బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నిర్మాణ దశలోనే ఎందుకు నివారించలేదు

ప్రభుత్వ భూముల్లో ఎకరాల కొద్ది ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో విఫలమైన అధికారులు 60 గజాల్లో ఇల్లు కట్టుకున్న పేదలపై ప్రతాపం చూపడం వెనుక ఉన్న అంతర్యం ఏంటో అర్థం కావడం లేదని పలువురు అంటున్నారు. దివ్యాంగురాలైన అభాగ్యురాలు పైసాపైసా కూడగట్టుకోని ఇల్లు కట్టుకుంటే అధికారులు మూకుమ్మడిగా దాడి చేసి కూల్చివేయడంతో ఆ కుటుంబం రోడ్డుపాలైంది. అధికారులు ముందే స్పందించి నిర్మాణాన్ని నిలిపివేస్తే పేదవారికి కనీసం పదిలక్షలైన మిగిలేవి కదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



ఎలివేటర్ కారిడార్ పనులను వేగవంతం చేయాలి

- సమీక్ష సమావేశంలో మేయర్ జక్కవెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో వరంగల్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులపై మేయర్ జక్కవెంకట్ రెడ్డి, కమీషనర్ డా. పి రామకృష్ణ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ గోవింద్ భంగార్, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జరుగుతున్న పురోగతిపై చర్చించారు. ఈ ప్రాజెక్టులో భూ సేకరణ, టీడీఆర్ ద్వారా నష్ట పరిహారం ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఉప్పల్ నల్ల చెరువు నుంచి నారపల్లి వరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని, ఈ గుంతల కారణంగా రోడ్డు ప్రమాదాలు నిత్యాకృత్యమవుతున్నాయని తెలిపారు. వరదనీరు వెళ్లేందుకు నిర్మించాల్సిన కల్వర్టు వెంటనే వేయాలని సూచించారు. పిల్లర్ నెంబర్ 117 దగ్గర, తులిప్స్ వద్ద, బంగారు మైసమ్మ గుడి వద్ద, బుద్ధ నగర్ నుండి వచ్చే వరద నీటిని మళ్లించేందుకు కల్వర్టులు నిర్మించాలని మేయర్ సూచించారు.ఈ కార్యక్రమంలో టీం లీడర్ ఆనంద్ రెడ్డి, అడ్మిన్ ఇంచార్జ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

- డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్
- బాలాపూర్‌లో భీమ్ మండపం సందర్శన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రతీ ఒక్కరికి విద్యతోనే మంచి గుర్తింపు వస్తుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.అర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం రాత్రి బాలాపూర్ గ్రామంలో బాలాపూర్ స్వేరో సర్కిల్ నాయకులు మైలరాం జగన్ ఆధ్వర్యంలో స్వేరో సర్కిల్ సభ్యులు, స్వేరో స్టూడెంట్స్ ఏర్పాటు చేసిన భీమ్ మండపం సందర్శించారు. అంతకుముందు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మహేశ్వరం అసెంబ్లీ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్, కమిటీ సభ్యులు బాలాపూర్ గ్రామానికి వచ్చిన ప్రవీణ్ కుమార్‌ను చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సర్కిల్ సభ్యులు ఎర్ర అశోక్, జిల్లా బాలరాజు, విక్రమ్, గణేష్ శివను సన్మానించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మీరు ఒక్క పూట తినకున్న పర్వాలేదు కానీ మీ బిడ్డలను బాగా చదివించి భవిషత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా చూడాలన్నారు.ఉన్నత స్థాయిలో చేరి లక్షల రూపాయలు సంపాదిస్తారని, తల్లిదండ్రులు పిల్లల ముందు తిట్టుకోవద్దు, కొట్టుకోవద్దు అని.. వారి ముందు మంచిగా ఉండాలని తల్లిదండ్రులను కోరారు. రానున్న కాలంలో ఇలాంటి భీమ్ మండపాలు, గ్రంథాలయాలను నెలకొల్పాలని కోరారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి



నవతెలంగాణ-మీర్‌పేట్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి అన్నారు. డివిజన్ పరిధిలోని సిర్లహిల్స్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా మంది కంటి చూపు సమస్యతో బాధపడుతున్నారని, అలాంటి వారు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఉచితంగా కంటి పరీక్షలు, అద్దాలు, ఆపరేషన్లు చేస్తారని, మూడురోజుల పాటు ఇక్కడ పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెండ్యాల నర్సింహా, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, బీంరాజు కాలనీవాసులు, సతీష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీధి జంతువుల దాహార్తిని తీర్చేందుకు నీళ్ల తొట్టెల పంపిణీ



నవతెలంగాణ- సరూర్ నగర్

వేసవి కాలంలో దాహార్తిని తీర్చుకునేందుకు నీళ్ళు దొరక్క ఆగ్రహావేశాలకు లోనై మనుషులు మీద దాడులు చేస్తున్న కుక్కలు లాంటి వీధి జంతువుల దాహం తీర్చేందుకు జాగతి అభ్యుదయ సంఘం, శ్రీ షిర్డీ సాయి అష్టాంగ యోగ శిక్షణా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మట్టితో చేసిన నీటి తొట్టెలతోపాటు పిచ్చుకల సంరక్షణా గూళ్లుఉచితంగా పంపిణీ చేశారు. లోటస్ ల్యాప్ స్కూల్ వేదికగా నిర్వహించిన కార్యక్రమానికి అతిథులుగా స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ యోగా గురువులు సిద్ధిరాజ్ తపోదనగిరి స్వామిజి, మంజు ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ మంజులా రెడ్డిలు హాజరైనారు. యోగ కేంద్రం గురువు ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రకతిని ని ప్రేమించండి, పోషించండి అంటూ శిక్షకులతో నినాదాలు చేయించారు. పర్యావరణ రక్షణలో భాగంగా పొల్యూషన్ కారకమైనటువంటి వాహనాలు వాడకూడదని, బ్యాటరీతో నడిచే వాహనాన్ని వాడాలని, శ్రీ ఇస్మాయిల్ గురూజీ ఆచరణాత్మకమైన జీవితం ఉండాలని భావనతో ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ బైక్ ను స్వామీజీ చేతుల మీదుగా తీసుకున్నారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత బాధ్యతతో పర్యావరణాన్ని కాపాడుకోవడం దినచర్యలో భాగం చేసుకోవాలని, భావితరాలకు ఒక మంచి ఆహ్లాదానుభూతిని పంచే ఆకుపచ్చని సమాజాన్ని నిర్మించుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గోపాల్ దాస్ రాము, యాదా రామలింగేశ్వరరావు, ఓబులేష్ యాదవ్, కవితా గోపాల్ రెడ్డి, నంబూరు తాతయ్య, వెంకట్ నారాయణ, యోగ శిక్షకులు, ఎల్ ఎస్ ఎన్ రెడ్డి వేణు లు పాల్గొన్నారు.



ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- కార్పొరేటర్ బి.సుజాతా నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్‌లోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పలు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ సూచించారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి బుధవారం కృష్ణనగర్ కాలనీలో పర్యటించి.. పలు సమస్యలపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని, వ్యర్థాలను రోడ్లపై వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. డివిజన్‌లోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా శాశ్వతంగా పరిష్కరిస్తామని, అందుకు తగిన విధంగా అధికారుల సూచనలు పాటిస్తూ కాలనీవాసులు సహకరించాలని కోరారు. జీహెచ్ఎంసీ ఏఈ హేము నాయక్, జలమండలి మేనేజర్ రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రేవతి, బిక్కు నాయక్, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ- ఘట్కేసర్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీలోని రాజమని ఆరోగ్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధులు పేదలకు వరం అన్నారు. లబ్దిదారున్ని శాలువతో సత్కరించి రూ.60,000/- చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశిస్సులు, మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో ఘట్కేసర్ మున్సిపాల్టీ అభివృద్ధి జరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఒక నమ్మకంగా నిలిచిందని, సీఎం కేసీఆర్ ప్రతి పేదవానికీ భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్లా మల్లేష్, నాయకులు బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం- మనువాదాన్ని మట్టుపెడదాం'



నవతెలంగాణ - హస్తినాపురం

ఏప్రిల్ 6 నుండి 14 వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం వారోత్సవాలను నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం హస్తినాపురం డివిజన్‌లోని నందనవనంలో సి.ఐ.టి.యు నాయకులు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, కార్యదర్శి పి. శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయుల జయంతుల నేపథ్యంలో కుల వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త క్యాంపెయన్ నిర్వహించినట్టు తెలిపారు. మనువాదాన్ని మట్టు పెడదాం అనే అంశం పై ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా సి.ఐటి.యు ఆఫీస్ దిల్‌సుఖ్‌నగర్‌లో మున్సిపల్ మండల స్థాయి సదస్సు ను నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు కార్యకర్తలు యాదమ్మ, మైసమ్మ ,శాంతమ్మ, పద్మమ్మ ,పాపమ్మ ,సాయి ,రమేష్ ,అంజమ్మ, ఇంద్ర, శాంతమ్మ ఆదిలక్ష్మి, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర యూత్ కార్యదర్శిగా రొంపల్లి సంతోష్ కుమార్

నవతెలంగాణ-నాగోల్

నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ ఆఫీసులో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా తాండూర్‌కు చెందిన రొంపల్లి సంతోష్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులుగా కొల్పూరి సంతోష్ కుమార్‌లను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఫెడరేషన్ జాతీయ సెక్రెటరీ, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్ర శేఖర్, యూత్ ప్రెసిడెంట్ కట్ట రవి కుమార్ గుప్త, రాష్ట్ర కార్యదర్శి జూలకంటి అశోక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

'మంత్రి సహకారంతో అభివృద్ధి పనులు'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని జల్‌పల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ యూసుఫ్ పటేల్ అన్నారు. బుధవారం జల్‌పల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. జల్‌పల్లి మున్సిపల్‌లో మంత్రి ఏ మాత్రం అభివృద్ధి కార్యక్ర మాలు అమలు చేయటం లేదని మహేశ్వరం నియోజ కవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించడం అర్థరహితమన్నారు. మంత్రి సహకారంతో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు అమలు చేస్తున్నామని తెలిపారు. రాజకీయ కోసం ప్రభుత్వంపై చిల్లర ఆరోపణలు మానుకోవాలన్నారు. జల్ పల్లి గేటు నుంచి వేసిన బీటీ రోడ్డు కనిపించడం లేదా, కనిపించకుంటే కంటివెలుగు కార్యక్రమంలో చూపిం చుకోవాలని సూచించారు. ఆ వార్డు ఎవరిది, కౌన్సిలర్ ఎవరు, పని చేయాల్సింది ఎవరు, అది తెలియకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి జల్‌పల్లి మున్సిపాలిటీకి ఎన్ని నిధులు వచ్చాయో వివరంగా తెలియజేయాలని కోరారు. అభివృద్ధికి చిరునామా జల్ పల్లి మున్సిపాలిటీ అని, చిన్నచిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూడటం బీజేపీ నాయకులకు అలవాటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, శంకర్, కొండల్ యాదవ్, పమీద అఫ్జల్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాంజాల జనార్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జల్‌పల్లి మున్సిపాల్టీ ప్రజా సమస్యలను పరిష్కారించాలి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం జల్‌పల్లి మున్సిపల్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కారం చేయటంలో పూర్తిగా విఫలమైనట్టు బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మంగళవారం జల్‌పల్లి మున్సిపాల్టీలో ప్రజా సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ వసంతకు స్థానిక కౌన్సిలర్ బూడుమాల యాదగిరి, ప్రశాంతి శ్రీధర్ గౌడ్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లో ప్రజలు వివిధ కాలనీలో డ్రయినేజీ, సరైన రోడ్లులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా డ్రయినేజీ, రోడ్ల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాల్టీకి కేంద్రం నిధులు ఇస్తున్నా... ప్రధాని మోడీ ఫోటో ఎందుకు పెట్టలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. జల్ పల్లి మున్సిపాల్టీలో అధికార పార్టీ, ఎంఐఎం పార్టీల రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు. మాజీ అధ్యక్షుడు శాంత కుమార్, గొరిగె మల్లేశ్, బీజేవైఎం అధ్యక్షుడు దిలీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మురళి, హరికష్ణ, నర్సింగ్ రావు, శ్రీకాంత్, ఖాజాపాష, రాము, వెంకటేష్, నర్సింహా, రామారావు, శాంతమ్మ, సీనియర్ నాయకులు మర్రి అంజిరెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్ ముదిరాజ్, రాళ్లగూడెం రామకష్ణారెడ్డి, బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బడంగ పేట్ దళిత సంఘం అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేనేజర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ దళిత సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మహరాజ్, ప్రధాన కార్యదర్శి గట్టుగుడ్ల మహిపాల్, ఆర్గనేసర్ సెక్రటరీ గట్టు బాల కష్ణ, బీసీ నాయకులు రనిజి తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునిల్ కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులోని పాత ఊరి నుంచి చర్చికి వెళ్లే దారిలో సి.సి రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్ పర్సన్ సహకారంతో వార్డు లో సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు బి. స్టేని .కె. ఆరోగ్యం , ఏ. రాజు కె. డొమినిక్ ,కె మార్తయ్య పి. జోజి , మరియు బి.అల్ఫోన్సమ్మ ,వరాలు .ఏ రాణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయాంజల్

ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 14వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాల్టీ మైనార్టీ నాయకుడు అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు రామస్వామి, మీసాల కిరణ్ కుమార్, ప్రేమ్ కుమార్, సున్యా నాయక్,శ్రీకాంత్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు .



విద్యార్థులకు ఆటవస్తులు పంపిణీ

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న రెయిన్‌బో హెూమ్ విద్యార్థులకు ఎలాంటి సహకారమైనా అందిస్తానని ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాచినపల్లి నవీన్‌గౌడ్ అన్నారు. బుధవారం బీజేపీ సీనియర్ నాయకులు మాచినపల్లి రాములు వర్ధంతి సందర్భంగా ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి రెయిన్‌బో హెూమ్ పిల్లలకు అన్నదానం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాచినపల్లి నవీన్ గౌడ్ మాట్లాడుతూ రెయిన్‌బో హెూమ్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముషిరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కంచి ముదిరాజ్, బీజేవైఎం నాయకులు సురేష్, కుశాల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో కుటుంబ పాలన

నవతెలంగాణ-ముషీరాబాద్

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన నడుస్తుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. దేశ వ్యాప్త పిలుపులో భాగంగా రాంనగర్ కార్పొరేటర్ కె.రవి చారి ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలో ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదంతో వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటైతేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గడ్డం నవీన్, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.ఉపేందర్, సీనియర్ నాయకులు నడిగొప్ప శ్రీనివాస్, కిరణ్, వేణు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, గోక మంగళ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

నవతెలంగాణ-కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్ పార్ట్-2 పాపిరెడ్డి నగర్‌లో బుధవారం శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు గజ్జల యోగానంద్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రజలతో మమేకమవుతూ.. ప్రజా సమస్యలతో పాటు డివిజన్‌లో ప్రధానమైన డ్రయినేజీ, రోడ్లు మొదలగు సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వంపై పోరాటం చేసి ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మణిభూషణ్, డివిజన్ ఇంచార్జ్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర యువమోర్చా నాయకులు సాయికుమార్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి విజిత్ వర్మ, బూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రాజేందర్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఇంద్ర కుమార్ రెడ్డి, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తల్లిదండ్రులు లేని అనాథాలు, తల్లి లేక తండ్రిలో ఎవరినో ఒకరిని కోల్పోయిన వారు, అంగవైకల్యం ఉన్న తల్లిదండ్రుల పిల్లలు కేంద్రం నుంచి లభించే రూ.4 వేల పారితోషకం కోసం అంగన్వాడీలో కాకుండా అల్వాల్‌లోని బాలల సంరక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదనీ, ప్రజలు అయోమయానికి గురికావొద్దని సూచించారు.

ఓయూలో పోస్ట్ కార్డ్ ఉద్యమం

నవతెలంగాణ-ఓయూ

పేపర్ లీకేజీ ఘటన జరిగి ఇన్ని రోజులైనా సీఎం కేసీఆర్ ప్రతిస్పందించక పోవడంపై టీఎస్ జేఏసీ చైర్మన్ భట్టు, శ్రీహరి ఖండించారు. బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని పోస్ట్ కార్డు సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. తదనంతరం ఓయూ లైబ్రరీలో ఉన్న నిరుద్యోగుల వద్దకు వెళ్లి



కేసీఆర్ రాజీనామా చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. దాదాపుగా 11 వందల ఉత్తరాలు నిరుద్యోగులు రాశారు. ఈ ఉద్యమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల నిరుద్యోగులను కలుస్తామని తెలిపారు. దీంతోపాటు రాష్ట్రపతి, గవర్నర్‌లను కుడా కలిసి నిరుద్యోగుల సమస్యలను వివరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ జేఏసీ అధ్యక్షుడు తుమ నవీన్‌యాదవ్, ఓయూ జేఏసీ అధ్యక్షుడు ప్రశాంత్, శ్రీనివాస్, శివకుమార్, చందు, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్ నాయక్, స్వామి పాల్గొన్నారు.

ఈద్గాలో కార్పొరేటర్ పనుల పరిశీలన



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్‌మండి కార్పొరేట్ సామల హేమ బుధవారం రంజాన్ సందర్భంగా చిలకలగూడ ఈద్గాలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ పనులను రూ.4 లక్షలతో చేపట్టినట్టు తెలిపారు. ఈద్గాకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏసీపీఈ కౌశిక్ పాల్గొన్నారు.

నాలా పూడికతీత పనుల పరిశీలన

బ్రాహ్మణ బస్తీలో నాలా పూడికతీత పనులను కార్పొరేటర్ సమాల హేమ పరిశీలించారు. వర్షాకాలంలో వర్షం నీరు సాఫీగా పోయేందుకు గాను సీతాఫలమండిలో ఉన్న నాలాల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. డివిజన్‌లో ఉన్న నాలాల్లో పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఈ కౌశిక్ పాల్గొన్నారు.



నేడు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో హెరిటేజ్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్టు బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జై సింహ తెలిపారు. బుధవారం విందు ఏర్పాటు చేయనున్న హెరిటేజ్ ఫంక్షన్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ పార్టీలు మతసామరస్యానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో బోలక్ పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్, ఖాదీర్, మహమ్మద్ భక్తి తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో కృతజ్ఞత బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కృతజ్ఞత బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. దేశంలో మునుపెక్కడా లేని విధంగా 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర సచివాలయానికి కూడా అంబేద్కర్ నామకరణం చేసి అంబేద్కర్, ఆయన ఆశయాల పట్ల తన నిబద్ధతను, దార్శనికతను చాటుకున్న కేసీఆర్‌కి కృతజ్ఞతతో గదరాజు చందు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీని ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి సెక్రటేరియట్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. నంతరం పలువురు మాట్లాడుతూ అంబేద్కర్‌ను గౌరవించుకోవడమంటే యావత్తు దేశాన్ని గౌరవించడమమే అన్నారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ వేల్పుకొండ వెంకటేష్, జంగయ్య, బొల్లు నాగరాజు, జలందర్ గౌడ్, రవి, గణేష్, డా.కృష్ణ, బొళ్ల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజు యాదవ్, నాగేంద్రరావు, అవినాష్, పాండు రంగ,శ్రీను నాయక్, జోసెఫ్, శ్రవణ్, శివ, కోతి అన్వేష్, విక్రమ్, పరుశురాం, నాయకులు పరిశోధకులు పాల్గొన్నారు.



సత్యాగ్రహ దీక్షకు భారీగా కదలి రండి

- కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

సత్యాగ్రహ దీక్షకు లక్షలాదిగా కదలి రండి అని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్ రెడ్డి అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ఫిష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరు రమేష్‌తో కలిసి సమావేశంలో ప్రసంగించారు. ఈ నెల 14వ తేదీన మంచిర్యాలలో నిర్వహిస్తున్న సత్యా గ్రహ దీక్షకు లక్షలాది మందిగా తరలిరావాలని కోరారు. ఖైరతాబాద్ నియోజకవర్గంచి అత్యధిక సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు.

మార్బుల్ స్టోన్ హమాలీ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కార్మికుల వేతనాలను పెంచాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మార్బుల్ స్టోన్ హమాలీ కార్మికులు లోడింగ్ అన్ లోడింగ్ పనులను నిలిపివేసి మార్కెట్ బంద్ చేశారు. శ్రీనగర్‌కాలనీ మార్బుల్ హమాలీ కార్మికులకు మార్బుల్ యజమానుల అగ్రిమెంట్ ప్రకారం రెండేండ్లకోసారి 16శాతం పెంచుతాం అని యాజమాన్యం కార్మికులకు తెలియజేసినట్టు తెలిపారు. ఈ ఏడాది 16శాతం పెంచాలని కార్మికులు యజమాన్యానికి తెలిపితే వారు 10శాతం పెంచుతామని చెప్పినట్టు తెలిపారు. 16శాతం పెంచాలని కార్మికులు అందరూ కలిసి సోమవారం నుండి పనులు బంద్ చేసి బుధవారం సమ్మెలోకి దిగారు. మూడో రోజు సమ్మె సందర్భంగా సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు రాపర్తి అశోక్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జీతాలు పెంచే వరకు కార్మికులందరూ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్బుల్ హమాలీ నాయకులు సత్యనారాయణ, రాజు, కేశవులు, ఆంజనేయులు, కృష్ణ, కురుమయ్య, చంద్రయ్య, తిరుపతి పాల్గొన్నారు.

డ్రయినేజీ వ్యవస్థపై దృష్టి సారించండి

నవతెలంగాణ-అంబర్‌పేట

జైస్వాల్ గార్డెన్ డ్రయినేజీ వ్యవస్థపై అధికారులు దృష్టి సారించాలని జైస్వాల్ గార్డెన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కాలనీలో డ్రయినేజీ వ్యవస్థపై స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జైస్వాల్ గార్డెన్ రెసిడెన్సి వెల్ఫేర్



అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ వాటర్‌వర్క్ మేనేజర్ ఎం.రోహిత్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మధుసూదన్ చారి, అశోక్ కుమార్, సత్యనారాయణ, దిలీప్ గౌడ్, రాకేష్, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మల్కాజిగిరి



ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం విశేష స్పందన లభించిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కంటి జబ్బులు, కంటి అద్దాలు, ఉచిత మందులు పొందుతున్నారని అన్నారు.

రంజాన్ బహుమతుల పంపిణీ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని 135 డివిజన్ వెంకటాపురంలోని రాజీవ్ నగర్ బస్తీలో ముస్లిం సోదరి సోదరులకు రంజాన్ పండుగ బహుమతులను ఎమ్మెల్యే మైనపల్లి హన్మంతరావు బుధవారం పంపిణీ చేశారు. కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, సయ్యద్ మొసిన్, అనిల్ కిషోర్, భాస్కర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాచారం గ్రామంలో పొంగి పొర్లుతున్న డ్రయినేజీ

- దుర్వాసన, దోమలతో ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-నాచారం

ఇంట్లో ఉక్క పోత.. బయట డ్రయినేజీ దుర్వాసనతో నాచారం గ్రామ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఏండ్లనాటి ఓపెన్ డ్రయినేజీలు ఎక్కడికక్కడ పొంగిపొర్లుతున్నాయి. రాత్రి దోమల మోత.. పగలు డ్రయినేజీ దుర్వాసనతో పిల్లలు, వద్దులు మంచాన పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణలో డ్రయినేజీలు, కాలనీలు శుభ్రంగా ఉండేవని ప్రజలు వాపోతున్నారు. నేడు సివరేజి వాటర్ వర్క్స్ జలమండలి అధికారుల ఆధీనంలో డ్రయినేజీల మురుగు నాచారం గ్రామంలో రోడ్లపై పరుగు పెడుతున్నా దున్నపోతు మీద వాన పడ్డట్టుగా ఉందని సివరేజ్ వాటర్ వర్క్స్ అధికారుల పని తీరని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల నాటి డ్రయినేజీ నాళాలు ఎక్కడికక్కడ జామ్ అయ్యి రోడ్లపై మురుగు పేరుకుపోయి దుర్వాసన, దుర్గంధం, వెదజల్లుతూ బయట కాలు పెట్టలేని దుస్థితినీ ఎదుర్కొంటున్నామని వారు చెబుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన వస్తారు..! చూస్తారు..! పోతారు తప్ప సమస్య పరిష్కారం చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంట్లో తినలేము బయటకు రాలేము అన్నట్లుగా ఉంది నాచారం గ్రామ ప్రజల పరిస్థితి.

బస్తీలో ఏ రోడ్లు చూసినా రోడ్లపై మురుగు వరదలా పారుతుంది. పాకురుతో పచ్చగా రోడ్లు దర్శనమిస్తున్నా ప్రజల కోసం పనిచేసే అధికారులు కన్నెత్తి చూడకపోగా ప్రజలపై కనికరం లేకపోవడంతో మురుగుతో సహజీవనం చేయవలసిన దుస్థితి ఎదురవుతుందని నాచారం గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధుల్లారా...! ఇచ్చిన హామీలను అమలు చేసి నాచారం విలేజ్ ప్రజల డ్రయినేజీ సమస్య తీర్చాలని వేడుకుంటున్నారు. నాచారం గ్రామంల్లో డ్రయినేజీ ఆనాటి గ్రామపంచాయతీ ఉన్నప్పటి నుంచి నేటి వరకు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం పొంగిపొర్లుతూ ఇబ్బంది కరంగా మారింది. ఇప్పటికైనా సివరేజ్ వాటర్ వర్క్స్ జలమండలి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామ డ్రయినేజీ సమస్యను పరిష్కరించండి అంటూ వేడుకుంటున్నారు. లేనిపక్షంలో సంబంధిత అధికారుల కార్యాలయం, స్థానిక ప్రజాప్రతినిధుల ఇల్లులు ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

'లీకేజీ ముద్దాయిలను బీజేపీ శ్రేణులు సన్మానించడం అప్రజాస్వామికం'

నవతెలంగాణ-కాప్రా



పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ ముద్దాయిలను బీజేపీ శ్రేణులు సన్మానిం చడం అప్రజాస్వామికమని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఉపాధ్య క్షుడు సతీష్ కుమార్ ఖండించారు. బుధవారం సతీష్ కుమార్ మాట్లాడుతూ లీకేజీ సూత్రధారులకు బీజేపీ అండగా ఉంటుందనే ప్రత్యక్ష సంకేతాన్ని ఇవ్వటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ ప్రధాన ముద్దాయి పోలీసు ఉన్నతాధికారులపై అసత్య ఆరోపణలు చేస్తూ, కేసు నుంచి తప్పించుకోవాలనే కుయుక్తులు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేసే బీజేపీ కుటిల నీచ రాజకీయాలను విద్యార్థులు, యువత దృష్టికి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తామని స్పష్టంచేశారు. పోలీసు యంత్రాంగం పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, లేకుంటే ఉన్నత హైకోర్టు న్యాయమూర్తితో సత్వర విచారణ చేపట్టి దోషులను జైలుకు పంపాలని వారు డిమాండ్ చేశారు.



సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మల్కాజిగిరి

సీవరేజ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్లో సివరేజ్ కార్మికులకు సరైన వేతనాలు చెల్లించలేదని, వారికి సరైన వైద్య సదుపాయాలు లేవని వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మల్కాజిగిరి సివరేజీ కార్మికుల సమాఖ్య, మల్కాజిగిరి కార్పొరేటర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన కార్పొరేటర్ తప్పకుండా వారి సమస్యలను పరిష్కరిం చడానికి పోరాటం చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా తన లెటర్ ప్యాడ్ పైన జనరల్ మేనేజర్ సునీల్ కుమార్‌కు లిఖితపూర్వకంగా రాశారు. సివరేజీ కార్మికులు నాగార్జున,సురేష్, ప్రదీప్,రాము, ప్రవీణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాలను గౌరవిస్తున్న సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ కానుకను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బుధవారం ఓల్డ్ మల్లాపూర్ జామా మసీద్, గ్రీన్ హిల్స్ కాలనీ మసీద్, గోకుల్ నగర్ మజీద్ లలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సర్వ మతాలను గౌరవిస్తూ వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ప్రతీ సంవత్సరం ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ తోఫా అందజేసి వారి కుటుంబాలలో సంతోషాలను చూడాలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతీ కుటుంబానికి రంజాన్ తోఫా అందించి అత్యంత పవిత్రమైన రంజాన్ వేడుకలను ధనిక పేద అనే తేడా లేకుండా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పళ్లా కిరణ్ కుమార్ రెడ్డి, వాసుదేవ్ గౌడ్, కాశీం, రెహమాన్, మునీర్, ముజీఫ్, తదితరులు పాల్గొన్నారు.

'పేదల కండ్లల్లో ఆనందం నింపాలనే కంటి వెలుగు'



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 21వ డివిజన్ పరిధి బీజేఆర్ నగర్ ఫేస్ 2 కమ్యూనిటీ హాల్ నందు స్థానిక కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేదల కండ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని కార్పొరేటర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతోకంటి వెలుగు కార్యక్రమాన్ని మొదటి విడత ప్రారంభించి అనేకమందికి కంటి అద్దాలను అందించారని, తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టి పేదల కంట్లో వెలుగులు నింపారని అన్నారు. మెడికల్ ఆఫీసర్ అజీజ్. కో ఆప్షన్ సభ్యులు. భూమా విజయ.పౌల్, డివిజన్ అధ్యక్షుడు, జక్కుల భాస్కర్, బాలనర్సింహ నగేష్, కష్ణ, గణేష్, వహబ్, రూబెన్, ప్రకాష్, వెంకటయ్య, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి'

నవతెలంగాణ-కాప్రా

వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర సేవా సమితి ఆధ్వర్యంలో కుషాయిగూడ పారిశ్రామిక వార్డులో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ కూలర్ చలివేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ బీ బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త రామారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మన్నె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటు చేసేందుకు కషి చేస్తున్న ఉత్తరాంధ్ర సేవాసమితి నిర్వాహకులను, దండుగుల ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకుడు తారకేశ్వర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమితి నిర్వాహకులు దండుగుల తారకేశ్వరరావు, కె. రవికుమార్, బి. ప్రశాంత్, టైలర్ అప్పన్న, కోటేశ్వరరావు, చిన్నకష్ణ, బి. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాకినేని బసవ పున్నయ్యకు నివాళి

నవతెలంగాణ-కాప్రా



సీపీఐ(ఎం) సిద్ధాంతకర్త మాకినేని బసవపునయ్య వర్ధంతి సభ ఈసీఐఎల్ లోని కమలానగర్‌లో గల సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహిం చారు. ఈ సభకు జిల్లా కమిటీ సభ్యులు పి వెంకట్ అధ్యక్షత వహించారు. వక్తలు యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే చంద్రశేఖర్, కోమటి రవిలు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతకర్తగా ఆయన గొప్ప కషి చేశారని, దేశంలో మార్క్సిస్ట్ పార్టీని అగ్రగామిగా నిలబెట్టడంలో ఆయన పాత్ర ఉన్నదన్నారు. సీపీఐ(ఎం) ఏర్పాటులో కూడా కీలకపాత్ర వహించారని అన్నారు. అంతేకాకుండా నిజాంకు వ్యతిరేకంగా పార్టీని ఐక్యంగా నిలబెట్టడంలో కూడా ఆయన కృషి గొప్పదని, అదే విధంగా ఆయన రాసిన రచనలు దేశంలో కమ్యూనిస్టు పార్టీ ప్రాముఖ్యత, నేటి పరిస్థితులలో అది నిర్వహించవలసిన పాత్ర గురించి ఈనాటికి అనుసరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జీ శ్రీనివాసులు, పీబీ చారి ఎం శ్రీనివాసరావు, శివరామకష్ణ, ఉన్ని కృష్ణన్, శోభ, గౌసియా, కపా సాగర్ తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ విగ్రహాల వద్ద బీజేపీ నాయకులు శుభ్రం చేసి నీటితో కడిగి శుద్ధి చేశారు.డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్య క్షులు రాగిరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ అంటేనే మహనీయులను స్మరించుకునే మాసమని అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డివిజన్ లోని మహనీయుల విగ్రహాలను శుద్ధిచేసి జయంతి వేడుకలకు సిద్ధం చేసినట్టు వెల్లడించారు. విగ్రహాలను శుభ్రం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు నవీన్, దయా గౌడ్, రవికాంత్, ప్రతాపరెడ్డి, నవీన్ గౌడ్, ఆనంద్ కుమార్, పాదం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు జరుగుతుంది : నందికంటి



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం నాటికి 30వ రోజుకు చేరుకున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో బాగంగా 139వ డివిజన్ లోని లెప్రసి కాలనీ, ఉప్పరిగూడ, సంజయ్ నగర్ కాలనీ, తాళ్లబస్తీ లలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలు చెప్పే సమస్యలు వింటూ రాబోయే ది కాంగ్రెస్ ప్రభుత్వం.. తమ ప్రభుత్వంలో రూ.500కే సిలిండర్, 2 లక్షల ఉద్యోగాలతో యువతకు భరోసా, 80 గజాల స్థలమున్న పేదలకు ఇల్లు నిర్మాణం కోసం రూ. 5 లక్షల సహాయం అందిస్తూ, ఆరోగ్యశ్రీ రూ. 5 లక్షల వరకు వర్తించే విధంగా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమేష్ సింగ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పీసీసీ డెలిగేట్ జీడీ శ్రీనివాస్ గౌడ్, సూర్య ప్రకాష్, బీకే శ్రీనివాస్, బుచ్చిబాబు, వేణు, మాజీద్, అంతోని, అన్వర్, శ్యామ్ రావు, ముక్తార్, మణికంఠ, వాయిద్, గుత్తి రామచందర్, పోల్కం వెంకటేష్, వినోద్ యాదవ్, ముజిబ్, సానాది శంకర్, రెబ్బ వాసు, మహేందర్ గౌడ్, రాములు, విట్టల్, రాజేష్ గౌడ్, ఫరీద్, షేక్, దుర్గా సాయి, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, పవన్, రోజా రమణి, రజిని, ఆశ, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

మరకత శ్రీ లక్ష్మీ గణపతికి అభిషేకం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కనాజిగూడ మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, హోమములు నిర్వహించారు. వ్యవస్థాపక నిర్వాహకులు కార్యనిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి సంప్రదాయ రీతిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

తోట శ్రీ లక్ష్మీ బృందం పాటల పూదోట

నవతెలంగాణ-కల్చరల్



ఈ మధు మాసంలో పాటను తోట శ్రీ లక్ష్మీ సహా గాయకుడు గుండె బాబూ రావుతో హృద్యంగా అలపించి శ్రీతల ప్రశంసలు అందుకొన్నారు. శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ఏం. జె. ఈవెంట్స్ నిర్వహణ లో సినీ గాన విభావరి జరిగింది. సుబ్బి రెడ్డి, అంబా దాస్,ప్రభాకర్ , బాపి రాజు సౌభాగ్య లక్ష్మి లక్ష్మీ గోపాల్ అరుణ, లక్ష్మి రత్నం తదితరులు నాటి నేటి పాటలను అలపించారు. ముఖ్య అతిథి గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి మాట్లా డుతూ న్యాయ వాద వృత్తి లో ఉండి సంస్థను స్థాపించిన శ్రీ లక్ష్మి ఉత్తమ గాయని గా పేరు తెచ్చుకున్నారని అభినందించారు

డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

నవతెలంగాణ-ఓయూ



తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ఇఫ్తార్ విందు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. రంజాన్ మాసంకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రాధన్యత ఇస్తుందన్నారు. అలాగే తెలంగాణలో కుల మతాల అతీతంగా ప్రజలు ఉంటారని, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో ప్రతీ ఒక్క కులానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. తార్నాక డివిజన్ ముస్లిం సోదరులు మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పోలీసులు నాకు రక్షణ కల్పించాలి

- గోరంట శ్రీనివాస్

నవతెలంగాణ-కాప్రా

తన అక్క , బావల నుంచి ప్రాణ హాని ఉందని కుషాయిగూడ చక్రిపురం కాలనీ లో నివసించే గోరంట శ్రీనివాస్ ఆరోపించాడు. బుధవారం కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించాడు. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామం తన స్వస్థలం అన్నారు. జీవనోపాధికై కుషాయిగూడ చక్రిపురం కాలనీలో నివసిస్తున్నానని తెలిపాడు. బ్రహ్మ చారి అయిన తన ఆస్తిని కాజేసేందుకు తన బావ వి. రవీందర్, అక్క శ్రీలక్ష్మి, వీరి కుమారుడు, వీరి అల్లుడు మహేష్‌లు తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించాడు. గత నెల మార్చి 26వ తేదీన చక్రిపురంలో తన నివాసానికి కొంతమంది కిరాయి రౌడీలను పంపించి నన్ను చంపేస్తామని తీవ్రంగా కొట్టి, బెదిరించారని తెలిపాడు. ఈ విషయమై మరుసటి రోజు కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో తాను ఫిర్యాదు చేశానని వెల్లడించాడు. తనను అక్కా బావ కొంతమంది కిరాయి రౌడీలు బెదిరించినట్లు ఆధారాలు చూపించినప్పటికీ పోలీసులు నామమాత్ర కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారని ఆరోపించాడు. తనపై హత్యాయత్నం చేసేందుకు రౌడీలు ప్రయత్నించారని కానీ పోలీసులు వారిపై హత్యాయత్నం సెక్షన్ల కింద కేసు పెట్టకపోవడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన తెలిపారు. ఇప్పటికీ మా అక్క, బావ ,వారి కుమారుడు, వారి అల్లుడి నుంచి ప్రాణహాని ఉందని ఈ విషయంలో పోలీసులు తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

కానుకలు పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

చిలకలగుడా లోని బడీ మసీద్ లో స్థానిక ముస్లిం లకు డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ముస్లింల ప్రయోజనాలను పరిరక్షించేందుకు పాటు పడుతోందని తెలిపారు. కార్పొరేటర్ సామల హేమ, యువ నేత రామేశ్వర్ గౌడ్, మైనారిటీ నేతలు, మసీద్ కమిటీ ప్రతినిధులు హాజరయ్యారు.



నల్గొండ జిల్లా గుర్రంపోడేలో ఆయుష్ మెడికల్ ఆఫీస్ గా నియమితులైన నేర్ధం భాస్కర్ గౌడ్ కుమార్తె డా. నేర్ధం మనుషా గౌడ్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

నవతెలంగాణ-కాప్రా

మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా...

- మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా పలు అభివద్ధి పనులకు గాను మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ. 4.50 కోట్లతో మంత్రి ఆధ్వర్యంలో బడ్జెట్ ఆమోదింపజేశారు. మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి నిధుల కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ సాధారణ నిధులు రూ. 13.5 లక్షలతో వైకుంఠ రథాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు చనిపోతే వారి అంతిమ సంస్కారాలు అత్యంత గౌరవంగా జరగాలని సీఎం కేసీఆర్ కోరుకుంటున్నారని, అందుకే దేశంలో ఎక్కడ లేనివిధంగా వైకుంఠ ధామాలు నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ. స్వామి, డీఈఈ సుమతి, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగాయపల్లి సుజాత, కొత్త హేమలత, మంగళపురి వెంకటేష్, కొత్త సురేఖ, వరగంటీ వెంకటేష్, మాదిరెడ్డి పావని రెడ్డి, సంపన్ బోల్ స్వప్న , గోగుల సరిత, ముప్ప శ్రీలత, గురువెళ్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు, విద్యాలయాలు కలిసి పనిచేయాలి

- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ
- కేజీఆర్ కళాశాలలో జాతీయ సమ్మేళనం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

పరిశ్రమలు, విద్యాలయాలు కలిసి పనిచేస్తే విద్యార్థులకు పరిశ్రమల మీద అవగాహన పెరుగుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణ అన్నారు. రాంపల్లిలోని కేజీఆర్ కళాశాలలో బుధవారం భారతదేశంలో సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలు - సందుంత అభివద్ధికి మార్గములు అనే అంశము మీద జాతీయ సమ్మేళనము కార్యక్రమం పై కళాశాల చైర్మెన్ గోవింద్ రెడ్డి అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల మీద అవగాహన పెంచుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. తెలంగాణా పారిశ్రామిక వేత్తలు అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న టీఎస్ ఐ పాస్ ,టీ హబ్ చిన్న పరిశ్రమలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు బాసర ట్రిపుల్ ఐటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట రమణి మాట్లాడుతు దేశంలో చిన్న మధ్యతరహా పరిశ్రమలు భారత ఆర్థికాభివద్ధికి వెన్నెముక అని, ఈ రంగమునకు ఇతర దేశాల మాదిరి ప్రభుత్వాల చేయూత అవసరమన్నారు. ఈ రంగంలో తెలంగాణ ప్రభుత్వం మెరుగైన సహకారాన్ని అందిస్తున్నందుకు అభినందించాలని పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో ప్రొ. రాములు, వెంకయ్య ,నాగేశ్వర్ రావు, ప్రొ. రమణారావు , ప్రొ. విజయలక్ష్మి పాల్గొన్నారు.

వేతనాలేమో జేబులోకి.. పనులేమో గాలికి..

- జలమండలి సిబ్బంది తీరే వేరయా...!

నవతెలంగాణ -నేరేడ్ మెట్

టంచన్‌గా వేతనాలేమో జేబులోకి వెళుతున్నాయి...తమ పనులేమో గాలికి... వదలేసి విందులలతో జల్సా లో కాలం గడిపేస్తున్నట్టు తెలుస్తోంది జలమండలి సిబ్బంది. తాజాగా వీరి పని తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలిలా ఉన్నాయి. నేరేడ్‌మెట్, వినాయక నగర్ డివిజన్ల పరిధిలోని రోజువారీగా నీటి సరఫరా చేసే వారు లైన్ మెన్ లు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీనికి చక్కటి ఉదాహరణ వినాయక నగర్ దీన్ దయాళ్ నగర్ కాలనీలో వాటర్ వర్క్స్ సిబ్బంది నల్లా మంజీరా వాటర్ నిర్వహణ పనులను విస్మరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేతనాలు తీసుకునే వాటర్ వర్క్స్ సిబ్బంది, వారి పని వారు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని, అది తమ పని కాదన్నట్టు సమీప ఇంటి యజమాలకు చెప్పి 'ఈ పని మీరే చూసుకోండి.. చేసుకోండి...' అంటూ చెప్పి... పనులు మానేసి డ్యూటీ టైంలో మందు విందులతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. తమతో పనిచేయించడం సిగ్గుచేటని ఇండ్ల యజమానులు.. సిబ్బంది తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరిలో ఎక్కడ చూసినా ఇదే తీరు ఉంటుందని స్థానిక ప్రజలు నుంచి విమర్శలు వెల్లువెత్తుతుండటం గమనార్హం. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

నవతెలంగాణ-కంటోన్మెంట్



కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ ప్రజా చైతన్న వేదిక జాతియ అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఒకటవ వార్డు న్యూ బోయిన్ పల్లిలో బీసీ చైతన్య వేదిక కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హారిక ఆనంద్ బాబు గౌడ్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బానుక మల్లికార్జున్ హాజరయ్యారు. బీసీ సీనియర్ నాయకులు అరుణ్ యాదవ్, బీసీ ప్రజా చైతన్య వేదిక కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షుడు పిట్ల రాజు ముదిరాజ్, కంటోన్మెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు ఓం ప్రకాష్ యాదవ్, బీజేపీ నాయకులు బి.ఎన్. శ్రీనివాస్, బీజేపీ కంటోన్మెంట్ ఓబీసీ మోర్చా వెంకట్ చారి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పాట ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్చరల్



ముఖ్య మంత్రి కే చంద్రశేఖర రావు వీరాభిమాని రాం ప్రతాప్ కాయత్స్య ఇటీవల భారత్ రాష్ట్ర సమితిగా తెలంగాణ రాష్ట్ర సమితి మారిన సందర్భాన్ని పురస్కరించుకొని కె.సి.ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ హిందీలో స్వయంగా పాటను రాసారు. ఈ పాటను అబ్బాస్ హృద్యంగా అలపించారు. ఈ ఆడియో క్యాసెట్‌ను రాష్ట్ర శాసనసభ ఉప సభా పతి పద్మా రావు తమ కాంప్ కార్యాలయం లో మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ హిందీ లో రామ ప్రతాప్ రాసిన పాట దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు చేరుతుందని అన్నారు. రాం ప్రతాప్ మాట్లాడుతూ కె.సి.ఆర్ చేపట్టిన పలు సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు తెలియ జేయాలని తపన తో ఈ పాట రాసినట్టు తెలిపారు.



సంస్కృతికి వారధి సంప్రదాయ కళలు

నవతెలంగాణ-కల్చరల్

సంస్కృతి సంప్రదాయ పరిరక్షణకు వారధి కళలు అని ప్రముఖ సినీ నటుడు రఘుబాబు అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై సాలభంజిక స్టూడియో ఫర్ ఆర్ట్స్ అండ్ పెరఫార్మెన్స్ పంచమ వార్షిక వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా రఘుబాబు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ లోనే కాక కేరళ రాష్ట్రంలోనూ సాల భంజిక సంస్థను నడుపుతూ కళా కళాకారులకు వేదిక కల్పించటం విశేషమన్నారు.సంస్థ స్థాపకుడు డాక్టర్ పట్టాలి ధన్య మీనన్, దీప, రమావాని సుందరి, ఆకాంక్ష సంస్థ సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్ధనారీశ్వర వెంకట్ సతీమణి నాట్య గురువు రిందా వెంకట్, నాట్య గురువు శ్రీనివాస్ కుమార్ లకు సత్కారం చేశారు తొలుత బాలల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి.




రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన వినీత

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన మర్రి రాజశేఖర్ రెడ్డిని పార్టీ ఏడో వార్డు సీనియర్ నాయకురాలు, బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ ఆర్ వినీత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాను సీనియర్ నాయకురాలు అని, ఎన్నికలు జరిగితే ఏడో వార్డు నుంచి తనకు అవకాశం కల్పించాలని ఒక వినతి పత్రాన్ని రాజశేఖర్ రెడ్డికి ఆమె అందజేశారు. స్పందించిన రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆశావాహుల పేర్లను తాను అధిష్టానం వర్గానికి పంపిస్తున్నట్టు చెప్పారు. పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు జయశీలం, నీతూ గ్లోరీ తదితర మహిళలు పాల్గొన్నారు.

'గోల్డెన్ ట్రయాంగిల్ ప్రీమియం నివాసం'

నవతెలంగాణ- బంజారా హిల్స్



గోల్డెన్ ట్రయాంగిల్ ప్రీమియం నివాసాలు హై రైజ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో అందరికీ అందుబాటు ధరలో లభిస్తుందని వక్తలు అన్నారు. లక్డికపూల్ లోని హెూటల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా ఈ ప్రాజెక్టు బ్రోచర్ని చైర్మన్ టి నర్సిరెడ్డి, సీఈవో ఎస్ సైలేందర్ రెడ్డి డైరెక్టర్ అనుదీప్ రెడ్డిలు చేతుల మీదుగా ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ... ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియో పోలీస్ ఐటి సెజ్, కోకాపేట్ మధ్యలో ఉన్న గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతంగా అన్నింటిని కలుపుతూ నాలుగు ఎకరాల సువిశాల ప్రాంతంలో నిర్మించామన్నారు. రూ. 6499కు గజం చొప్పున కొన్ని రోజుల ఆఫర్‌గా ప్రకటిస్తున్నామని వివరించారు.

ప్రసూననగర్‌లో ఎమ్మెల్యే వివేకానంద పాదయాత్ర



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో "ప్రగతి యాత్ర"లో భాగంగా 42వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రసూననగర్ కాలనీలో పాదయాత్ర చేస్తూ పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. వరద నీటి సమస్య లేకుండా నాలా పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ ప్రాంతంలో రూ.1.90 కోట్లతో సహకారం అందించి రోడ్లు, డ్రైనేజీ ,మంచినీటి వసతులు కల్పించినందుకు ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి, సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ సర్వేశ్ కుమార్, లక్ష్మణ్ గౌడ్ జనరల్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ సాంబశివరావు, రవీందర్, అనిల్‌కుమార్, రవికుమార్, సిద్దులుగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, చంద్రయ్య, అర్జున్‌రావు, శ్రీనివాస్ ట్రెజరర్ రామకృష్ణారెడ్డి, షిప్ అడ్వైజర్ నరేంద్రబాబు, అడ్వైజర్ శంకర్, నారాయణ నాగేశ్వరరావు, డీఈఈ భానుచందర్, ఏఈ సురేందర్ నాయక్ పాల్గొన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా కవి సమ్మేళనాలు

నవతెలంగాణ-కల్చరర్

రాష్ట్ర సచివాలయంకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ నామకరణం చేయటంతో పాటు 125 అడుగుల ఎత్తైన ఆయన విగ్రహస్త్ర ఏర్పటు చేసిన ముఖ్యమంత్రి కే.సి.ఆర్‌కు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర వ్యాపితంగా సాహిత్య అకాడమీ గ్రంథాలయ పరిషత్ నిర్వ్యహణలో కవి సమ్మేళనాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నగర కేంద్ర గ్రంథాలయ సమావేశ మందిరంలో ప్రారంభ సభ జరిగింది. పలువురు వర్ధమాన ప్రవర్ధమాన కవులు తమ కవితలు చదివారు. సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ప్రతి వారిలోనూ ఒక స్పూర్తిని సామాజిక చింతన భావన కలిగిస్తుందన్నారు. రాబోయే తరాలకు ముఖ్యమంత్రి గొప్ప బహుమతిని అందించారని కొనియాడారు. గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ దూర దృషికి విగ్రహం సచివాలయ నామకరణం ఉదాహరణ అన్నారు. ముఖ్య అతిధి బి.సి.సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ అంబెద్కర్ ఒక కుల వర్గానికి ప్రతినిధి కాదని అన్నారు. సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తొలి పలుకులు పలికిన కార్యక్రమంలో నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ప్రసన్న, కార్యదర్శి పద్మజ, తెలంగాణ సాహితి అధ్యక్షులు ఆనందాచారి, లెక్చరర్ల ఫారం అధ్యక్షులు అబ్దుల్ షాహీద్, అరసం కార్యదర్శి రాపోలు సుదర్శన, ప్రొఫెసర్ రఘు, యాకూబ్ ఆనంతోజు మోహన్ కృష్ణ, కానకా చారి పాల్గొన్నారు

విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వాలి

నవతెలంగాణ-మేడ్చల్

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో మేడ్చల్ పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు సత్తాచాటారు. ఈ పోటీల్లో బంగారు, సిల్వర్ పథకాలు సాధించారని యూనివర్సల్ 369 కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ గడ్డం సాయికుమార్ బుధవారం తెలిపారు. కరాటే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను మే నెలలో వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి ఇండో నేపాల్ కరాటే పోటీలకు మేడ్చల్ పట్టణం నుంచి 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానందా రెడ్డిలు అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. మేడ్చల్ పట్టణానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి కరాటేలో మంచి పేరు తీసుకొచ్చినటువంటి వీరికి ఎల్లప్పుడూ తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకూ వేసవిలో కరాటేలో శిక్షణ ఇవ్వాలని ఎంపీపీ,జెడ్పీటీసీ సూచించారు.



రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం జేఎన్టీయూహెచ్‌లో ఎన్ఎస్ఎస్, జేఎన్టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరానికి ఆయనతో పాటు రిజిస్ట్రార్ మజ్జర్ హుస్సేన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో సుమారు 450 మంది విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయలక్ష్మి, డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఈసీ మెంబర్స్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నర్సింహా రెడ్డి, యూనివర్సిటీ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ డాక్టర్ ఎల్.సైదానాయక్, జేఎన్టీయూహెచ్‌బీఈ ఎస్అండ్‌టీ కోఆర్డినేటర్ ఎన్ఎస్ఎస్ డాక్టర్ ఎ.బలరాం నాయక్, హెచ్‌వోడీ, డాక్టర్ ఎన్,ఎస్,రాజు, డాక్టర్ నాగ సుజాత, డాక్టర్ రజని, పీఆర్‌వో ఉషారాణి, ఈఈ చంద్రశేఖర్, జే.ఆర్.మాధవరెడ్డి, డి.ఆర్.శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, వంశీరెడ్డి, రమేష్, అశ్రత్, శివరెడ్డి, బాలకష్ణ, హజ్యు, సురేష్, వంశీరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి హాస్పిటల్‌లో 'పేరెంట్స్ ఫోరం విశిష్ట' కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెదక్ జిల్లాలో మొదటిసారిగా "పేషెంట్స్ ఫోరమ్" అనే విశిష్ట కార్యక్రమాన్ని నిర్వహించింది. హాస్పిటల్ ఎండీ, సీనియర్ కార్డియాలజిస్టలతో సంభాషించడానికి కార్డియాక్ రోగులు, వారి కుటుంబసభ్యులను ఒకచోట చేర్చడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి, మల్లారెడ్డి హెల్త్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రీతిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. "పేషెంట్స్ ఫోరమ్ "లో రోగులు, వారి కుటుంబాల వారు వారి అనుభవాలు, సవాళ్లు, కార్డియాక్ కేర్ భయాలను చర్చించడానికి ఒక వేదికను అందించింది. హాస్పిటల్‌లోని కార్డియాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రకాష్ అజ్మీరా మాట్లాడుతూ "ఒక వైద్య నిపుణుడిగా, రోగి-సంపూర్ణ సంరక్షణను అందించడం, రోగులకు వారి ఆరోగ్యం పట్ల బాధ్యత వహించేలా వారిని బలోపేతం చేయడం మా బాధ్యత. పేషెంట్స్ ఫోరం రోగులు, కుటుంబాలు, వైద్య నిపుణులను సహాయక, సహకార వాతావరణంలో ఒకచోట చేర్చుకోవడం ద్వారా ఈ లక్ష్యాన్ని ఎలా సాధించవచ్చో చెప్పడానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. గుండె సంబంధిత సమస్యల అధికంగా చికిత్స చేయడం ద్వారా నివారించదగినవి. సరైన జాగ్రత్తతో, రోగులు ఆరోగ్యంగా జీవితాలను కొనసాగించగలరు" అని తెలిపారు. హాస్పిటల్స్ సీఓఓ మహేంద్ర పాల్ మాట్లాడుతూ "రోగికి సంపూర్ణ సంరక్షణను అందించడం ద్వారా సమగ్రమైన ఆరోసమాజానికి ఆరోగ్యాన్ని అందించడానికి మల్లా రెడ్డి నారాయణ హాస్పిటల్ నిబద్ధతకు పేషెంట్స్ ఫోరమ్ ఒక నిదర్శనం. ఈ హాస్పిటల్‌లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. భవిష్యత్తులో రోగులకు, వారి కుటుంబాల వారికి వారి ఆరోగ్యం గురించి సమాచారాలు తెలుసుకోవడం, అవసరమైన మద్దతుతో బలోపేతం అవుతుంది" అని తెలిపారు.

దళితుల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ -బాలానగర్

దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాజు కాలనీ కమాన్ వద్ద బాబా సాహెబ్ భీంరావు అంబేద్కర్132వ జయంతిని పురస్కరించుకుని బుధవారం నూతన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాటాడుతూ నియోజకవర్గ దళిత సంక్షేమ నిధికి తన వంతుగా సహాయంగా రూ.50 వేలు ఆ సంఘం అధ్యక్షుడు ఆదిముళ్ల రాము, చీఫ్ అడ్వైసర్ విల్సన్ సమక్షంలో అందజేశారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ తాను దళితుల అభ్యున్నతికి పాటు పడతానని, వారి సమస్యలపై కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటూ వారికి ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు కల్మూరి శ్రీనివాస్ రావు, జెర్రిపోతుల రవీందర్, ఎడ్ల ప్రభాకర్, ఎస్.కె. శ్రీనివాస్, సుంకే సరోజ, దీప్తి, రామన్, శంకర్, మధు మోహన్, ఆకుల నరేందర్, ప్రసన్న, ఎడ్ల సతీష్, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ప్రపంచ దేశాలకు ఆదర్శం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భారత రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నరసింహా రెడ్డి అన్నారు. జేయన్టీయుహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ-2023 గోడపత్రికను వర్సిటీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ కన్వీనర్‌గా నియమితులైన మంద రంజిత్ కుమార్‌ను ప్రశంసించారు. జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, జేఏసీ గౌరవాధ్యక్షులు మేడి పాపయ్య అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రణయ్, కమిటీ సభ్యులు అజయ్, వెంకటేష్, మహేందర్, రఘు, లేదు, నవీన్, శివ ,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార ఉద్దేశ్యమే పబ్లిక్ కాంట్రాక్టు కార్యక్రమం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే ముఖ్య ఉద్దేశంతోనే పబ్లిక్ కాంట్రాక్ట్ కార్యక్రమమని అని మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అన్నారు. సుభాష్‌నగర్ 130 డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్, సుభాష్ నగర్ లాస్ట్ బస్‌స్టాప్, సూర్యనగర్, గంపల బస్తీ, శ్రీరామ్ నగర్, సుభాష్ నగర్-1, సుభాష్ నగర్-2లలో బుధవారం సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పబ్లిక్ కాంట్రాక్ట్ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని బస్తీ సంక్షేమ సంఘాలతో మమేకమై అన్ని రకాల అభివృద్ధి పనులు, సౌకర్యాలను వందరోజులలో కల్పించే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ పాపమా, జిహెచ్ఎంసి అధికారులు, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, వివిధ కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులు, డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి పద్మావతి, శేషు, బీసీ సెల్ అధ్యక్షుడు శేఖర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కృష్ణ, నాగిరెడ్డి, భద్రయ్య, పద్మజ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనుల పరిశీలన

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ డివిజన్‌లోని రమ్యా గ్రౌండ్‌లో నూతనంగా నిర్మిస్తున్న నందమూరి తారక రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమందికి మార్గదర్శకులైన ఎన్టీఆర్‌తో పేరుతో సొంత నిధులతో ఈ పాఠశాల నిర్మించడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. పాఠశాల నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. త్వరలోనే ఈ పాఠశాల నిర్మాణం పూర్తి చేసి.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఐ రెడ్డి, మెహబూబ్, రాంబాబు నాయుడు, గఫూర్, అంజి రెడ్డి, ఆది , రామ రాజు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.